నిష్పాక్షయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం 24-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 148 రూ॥ 6.00


# "చేనేత సొమ్ములో "... చేతి వాటం"..ఎపిసోడ్-1



ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# "టెస్కో మంట"..

# "మంత్రి కి తంట"?






మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# అమాయక మంత్రి ..ఆడిస్తున్న అధికారి?




- "ఆడిట్" లేకుండా అడ్డగోలుగా సంపాదనకు ఎగబడిందెవరు?
- సొమ్ముకు బదులు "బంగారు బిస్కెట్లు" బాగోతం ఏమిటి?
- మంత్రి "తుమ్మల" ప్రకటన తర్వాత చర్యలేవి?
- "బోగస్ సంస్థల" వెనకున్న వాళ్లెవరు?
- విచారణాధికారిని పక్కన పెట్టిందెవరు?
- "టెస్కో"లో ఏం జరుగుతోంది!
- "టెస్కో"లో కోట్లు కొట్టేసిందెవరు?
- చేనేతల పొట్టకొట్టిందెవరు?
- నేతన్నల పేరు చెప్పి మెక్కిందెవరు?
- "జయేష్ రంజన్" ఆదేశాలు బుట్ట దాఖలు చేసిందెవరు?
- "భారీ కుంభకోణానికి" బాధ్యులెవరు?
- "విజిలెన్స్ ఎంక్వైరీ" ఎందుకు ఆగింది?
- ఎంక్వైరీ అధికారులను తొలగించాల్సిన అవసరం ఏమివచ్చింది?



## "సిబిఐ"కి అప్పగిస్తేనే అన్ని విషయాలు బయటకొస్తాయి?

ఏ రోజునుంచైతే తగ్గానో...ఆ రోజు నుంచి నెగ్గడం మర్చిపోయాను అంటే ఇదేనేమో! ఈ కష్టం పగవాడికి కూడా రావొద్దేమో!!

ఆ మంత్రికి తెలంగాణ ప్రజల్లో మంచి పేరే వుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆ కుటుంబానికి రాజకీయంగా గొప్ప కీర్తి వుంది. కొన్ని దశాబ్దాలుగా ఆ కుటుంబం ప్రజాసేవలో ముందు వరుసలో వుంది. ఇప్పటి వరకు రాజకీయంగా వెలెత్తి చూపలేనంత పరువు ప్రతిష్ఠ వుంది. రాజకీయాలలో ప్రజాసేవలో తన తండ్రిని కోల్పోయిన త్యాగం ఆ కుటుంబానికి సొంతం. ప్రజల్లో ఆ కుటుంబం మీద ఎంతో నమ్మకం, విశ్వాసం వుంది.

రాజకీయంగా ఎలాంటి నాయకుడికైనా కొన్ని సార్లు విమర్శలు తప్పవు. ఈ నాయకుడుపై ఉమ్మడి రాష్ట్రంలో గాని, ఇప్పుడు గాని పెద్దగా విమర్శలు లేవు. సమర్థవంతమైన నాయకుడు అనే గుర్తింపే వుంది. ఉన్నత విద్యావంతుడు. సమస్యల మీద అవగాహన వున్న నాయకుడు. అదృష్టం కలిసివస్తే ముఖ్యమంత్రి కూడా అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయి. ఇప్పటికే రాజకీయంగా ఆయన ఎదగాల్సినంత ఎదగలేదు. రెండు సార్లు మంత్రి పదవి అనుభవిస్తున్నా తగిన స్థానం దక్కలేదు. కీర్తి ప్రతిష్ఠలకు కొదువలేదు. అయినా రాజకీయంగా వెనకబడుతున్నాడు. తగినంత గుర్తింపు రావడం లేదు అని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు మధనపడుతుంటారు.

ఒక రకంగా చెప్పాలంటే రాజకీయంగా నెంబర్‌వన్ స్థానంలో వుండాల్సిన నాయకుడే...కానీ తనకు ప్రమేయం లేని అంశాలు తన మెడకు చుట్టుకునేలా వున్నాయి. ఆ సమస్యలు ఆయనను కలవరపెడుతున్నాయి. తన రాజకీయ జీవితానికి ముగింపు పలికేలా వున్నాయి. ఎందుకంటే ఎంతటి నేతలనైనా కడిగేయగల నాయకుడుగా పేరుంది. అవినీతికి ఆమడ దూరం వుంటాడనే అభిప్రాయం అందరిలోనూ వుంది. అలాంటి నాయకుడు వివాదాల మధ్య ఇరుక్కుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఎవరికీ చెప్పుకోలేడు. నాకు సంబంధం లేదని తేల్చేయలేడు. అందుకే అటు చెప్పుకోలేక, ఇటు చక్కదిద్దుకోలేక సతమతమౌతున్నాడు. ఉజ్వలమైన తన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందేమో? అని మధనపడుతున్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను అడుగడుగునా నిలదీసిన ఆ నాయకుడు ఇప్పుడు నోరు మెదపడానికి కూడా ఇబ్బంది పడుతున్నాడు. తాను మంత్రిగా వున్నప్పటికీ సరిదిద్దుకునే అవకాశం లేని సమస్యలను ఎదుర్కొంటున్నాడు. భయటపడలేని పరిస్థితులు ఎదురౌతాయని ఆందోళన చెందుతున్నారు. రాజకీయమా! కుటుంబమా అని తర్జనభర్జన పడుతున్నాడు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా వుంది. రాజకీయంగా ఆయనకు పదవులు రావాలి. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలి. అనే దృక్పథంతో వున్న ఆ నాయకుడికి "టెస్కో"లో జరిగిన కుంభకోణం మూలంగా తలపట్టుకుంటున్నారు. తలెత్తుకోలేని పరిస్థితి వస్తుందని భయపడుతున్నాడు.


పూర్తి వార్త 12లో




# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY





మంగళవారం 24-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 148 రూ॥ 6.00




## భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

- ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం
- క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదని మోడీ స్పష్టీకరణ

5 లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన



5 లో

## కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం

భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు



## నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది

- దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు
- కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సీఎం
- సీఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు

5 లో



## చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

- దీనిని పోక్సో చట్టంలో చేర్చాలని కేంద్రానికి సూచన
- మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం

6 లో



# వరద బాధితులకు సహాయార్థం

- సీఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ
- వరదబాధితులకు 50లక్షల చెక్కు అందచేత

6 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే వారిని ఆదుకునేందుకు సినీ హీరో, సూపర్ స్టార్ మహేశ్ బాబు ముందుకు వచ్చారు. ఇప్పటికే ఆయన ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెరో రూ. 50లక్షల చొప్పున ప్రకటించారు. ఈ మేరకు ఇవాళ(సోమవారం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దానికి సంబంధించిన రూ. 50లక్షల చెక్కును అందజేశారు. అలాగే ఏఎంబీ మాల్ తరపున మరో రూ. 10లక్షలు అందజేశారు. దీంతో ఆయన తెలంగాణకు మొత్తంగా

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సిద్ధం



- 100 ఎకరాల్లో న్యాయకళాశాల
- సీఎం చంద్రబాబు సమీక్షలో వెల్లడి

అమరావతి,నేటిధాత్రి:
కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్‌భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

# గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత



- బీఆర్ఎస్ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు
- ఆస్పత్రిలో వసతుల పరిశీలనకు వెళ్లిన టీమ్
- పోలీసుల తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
హైదరాబాద్ గాంధీ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దవాఖానలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్యతోపాటు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,



ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మాగంటి గోపీనాథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. పోలీసు వాహనాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు.
గాంధీ సహా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని

5 లో

## శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే





6 లో

- గత ప్రభుత్వం ఆస్తుల అమ్మకానికి యత్నం
- ఆభరణాలు క్షేమంగా ఉన్నాయా లేదా విచారించాలి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటన

# పంటలు ఎండుతున్న కానరాదా



5 లో

- కృష్ణాలో నీళ్లున్నా..ఎందుకు ఇవ్వడం లేదు
- గండ్లు పూడ్చడంలో నిర్లక్ష్యం ఎందుకు
- ముగ్గురు మంత్రులు ఉన్నా ఫలితం లేదు
- మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పంటలు దెబ్బతింటున్నా, ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.

## కాంగ్రెస్ తొత్తులుగా పోలీసులు

- ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ఇంటిపై దాడి
- ఏపీ తరహాలో వారికి శిక్షలు తప్పవు
- హరీష్ రావు తీవ్ర హెచ్చరికలు

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వానికి కొందరు పోలీస్ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని.. ఏపీ తరహా

5 లో



## కాంగ్రెస్ - కేసీఆర్‌కు పొంగులేటి మధ్యవర్తిత్వం నిజం కాదా..

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నేటిధాత్రి:
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతుందే

5 లో



6 లో

## ఏ పరీక్షకైనా సిద్ధం

టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## కావూరి హిల్స్‌లో ఆక్రమణ కూల్చివేత



5 లో

కోర్టు ఆదేశాలు ఉన్నాయన్న కమిషనర్ రంగనాథ్

# కూల్చివేతలు ఆపండి

- దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి
- బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు



హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే

హైదరాబాద్,నేటిధాత్రి:
చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో

5 లో





## తిరుమల ఆలయంలో శాంతిహోమం

- పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ
- ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ కార్యక్రమం
- స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు.. ప్రసాదాల తయారీ
- తితిదే ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ

6 లో


**రిపోర్టర్లు కావలెను**

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో "స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

# నేటిధాత్రి జిల్లాల అనుబంధం

24-09-2024 మంగళవారం

## పోగొట్టుకున్న ఫోన్ ను అందజేసిన పోలీసులు



గంగాధర, నేటిదాత్రి :
గంగాధర మండల కేంద్రానికి చెందిన మల్యాల రాజేందర్ అనే యువకుడు ఈనెల 18వ తేదీన తన వివో %జ%23 ఫోను పోగొట్టుకుని గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు www.ceir.gov.in ఆన్లైన్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి విచారణ చేశారు. ఫోన్ దొరికిన వ్యక్తి తన సిమ్ కార్డును ఫోన్ లో వేయగా సమాచారం గంగాధర పోలీస్ స్టేషన్ కు చేరింది. దీంతో ఫోన్ దొరికిన వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని సోమవారం గంగాధర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నరేందర్ రెడ్డి రాజేందర్ కు అందజేశారు. అందజేసిన ఎస్ఐకి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపాడు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్



నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నకార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మికులకు కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. సోమవారంచండూరు మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ ల పత్రాలను దగ్ధం చేసి, నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. 2014 నుండి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలో చాలా మార్పులు చేశారని,29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు.కనీస వేతనానికి గ్యారెంటీ లేకుండా ఎనిమిది గంటల పని విధానానికి బదులు 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరిని పర్మినెంట్ చేయాలని, రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయి మెంట్స్ లో కనీస వేతనాలు సవరించాలని ఆయన అన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ,బోనస్, గ్రాట్యూటీ అమలు చేయాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ వి ఓఏ లు, విద్య, వైద్యరంగం తో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. గడిచిన 10 ఏళ్లలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు, సెప్టెంబర్ 30న చలో లేబర్ కమిషనర్ రేట్ జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,చండూర్ మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కత్తుల సైదులు యూనియన్ ఉపాధ్యక్షులునల్లగంటి లింగస్వామి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, పిట్టల చిన్న వెంకన్న, ఏ కాలపు అంజయ్య, బొమ్మర గోని సుమన్, బొమ్మరగోని అంజయ్య, బొమ్మర గోని గిరి, జే,కుమార్, పిట్టల అంజి,ధనయ,రమేష్,బి పంగి నాగరాజు, పెద్ద వెంకన్న, గండూరి వెంకన్న, బక్కమ్మ, చంద్రమ్మ, కలమ్మ, అలివేలు, ఎల్లమ్మ, రేణుక, లక్ష్మమ్మతదితరులు పాల్గొన్నారు.

## గొర్లవీడులో స్కూల్లో పోషణ మాస మహోత్సవాలు

### అంగన్వాడి టీచర్లు సరోజన కవిత



భూపాలపల్లి, నేటిధాత్రి :
భూపాలపల్లి రూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో గొర్లవీడు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి పోషణ విలువల గురించి తెలియజేయడమైనది ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సునిత మాట్లాడుతూ గ్రామంలోని గర్భినీలు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలకు ఏ ఒక్కరికి పోషణ లోపం లేకుండా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు కానీ బాలింతలు కానీ ఎవరికైనా ఏదైనా ప్రాబ్లం ఉంటే అంగన్వాడి టీచర్లకు వెంటనే తెలియజేయాలి అని సూచించారు. ఎం ఎల్ ఎచ్ కార్తీక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొర్లవీడు ను నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరోజన,కవిత, వసుమతి,శారద, లత, సరళ,ఏ ఎన్ ఎం గీత, అంగన్వాడి హెల్పర్లు, ఆశా వర్కర్లు, వి ఏ ఓ లు,వి ఓ లు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 23 బ్లాక్ డే

### సీఐటీయు జిల్లా సెక్రెటరీ ఆకుదారి రమేష్



భూపాలపల్లి, నేటిధాత్రి :
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిఐటీయు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 బ్లాక్ డేగా నిర్వహించడం జరిగింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలి. బొగ్గు బ్రాకులను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలి, సింగరేణి కి నేరుగా గనులను కేటాయించాలి. కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి. అంగన్వాడి,ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలి. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడానికి ఉపసంహరించుకోవాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలి. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలకు తగ్గకుండా చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, కార్మికులు శంకర్, అబ్బాస్, నవీన్ జ్ఞానేశ్వరి గోమాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉన్న ఇసుకను సీజ్ చేసిన తహసిల్దార్ వనజ రెడ్డి



జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఖాసింపల్లి, ఇందారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 53 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక కుప్పలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. జైపూర్ మండల ప్రజలు ఎవరైనా అక్రమంగా ఇసుక తరలింపు చేసిన ఇసుక నిల్వ చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పదేపదే ఇలాంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు కూడా తమకు అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాలు జరిగినట్లయితే సమాచారం అందించాలని, అధికారులకు సహకరించాలని తహసిల్దార్ వనజ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎమ్మార్వో వనజ రెడ్డి, గిరిధవర్ తిరుపతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెగారెడ్డిని కలిసిన వనపర్తి రేషన్ డీలర్లు



వనపర్తి, నేటిధాత్రి:
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వనపర్తి రేషన్ డీలర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బచ్చురాం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ప్రతి నెల గౌరవ వేతనంగా 5000 రూపాయలు క్వింటాలుకు 300 కమిషన్ ప్రజలకు రేషన్ షాపుల ద్వారా 9 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ గోదాం నుండి రేషన్ షాపులకు బియ్యం బస్తాలు తూకం తక్కువగా వస్తున్నాయని బియ్యం తక్కువగా రావడం వల్ల రేషన్ డీలర్లు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ తూకమున్న బియ్యం బస్తాలను ప్రభుత్వం వాపస్ తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. లారీ డ్రైవర్లు ప్రభుత్వ పిడిఎఫ్ బియ్యం రేషన్ షాపులకు అన్లోడింగ్ చేసిన తర్వాత అదనంగా డబ్బులు ఇవ్వాలని హమాలీలు దౌర్జన్యం చేస్తున్నారని వారిని కట్టడి చేయాలని ఆయన కోరారు. డీలర్లు ఆకస్మికంగా మరణించి కుటుంబానికి 20 000 ఆర్థిక సహాయం దహన సంస్కారాల కొరకుఇన్సూరెన్సు ద్వారా 10000డీలర్ల కుటుం బాలకు ఇవ్వాలని కోరారు .ఎమ్మెల్యే ని కలిసిన వారిలో వనపర్తి రేషన్ డీలర్లు రాఘవేంద్ర గోపి ఆనంద్ మన్యం జనార్దన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గ్రోతు మేళా పోషణ మాస ఉత్సవాలు



చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో రమణమ్మ త్రివేణి అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన గ్రోత్ మేళ పోషణ్ మాస ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డిస్టిక్ ఇంజనీరింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమం యొక్క ఉద్దేశం జయప్రద సూపర్వైజర్ మెడికల్ ఆఫీసర్ రాకేష్ అందరికీ తెలియపరిచినారు, పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ప్రతి నెల బరువు ఎత్తులు ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ లోపు అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి తీయించుకోవాలి అని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా శారీరకంగా మానసికంగా కండరాల అభివృద్ధి లోప పోషణ ఏదైనా జబ్బులు ఉన్న చిన్న వయసులో గుర్తించి సరియైన ఆరోగ్య పరీక్షలు చేయించుతు వయసుల వారీగా కొలతల ప్రకారం సమతుల ఆహారం పిల్లలకు తినిపించినప్పుడు ఆరోగ్యవంతంగా ఎదిగి నేటి బాలలే రేపటి పౌరులుగా అన్ని రంగాలలో రాణించగలుగుతారని వివరించడం జరిగింది. స్కూలు హెచ్ఎం నాగరాజు మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం వల్ల డబ్బుతో పాటు పిల్లలు ఆరోగ్య పరిస్థితి కుంటుపడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ సుగుణ కుమారి హెచ్ ఇ ఓ సంజీవరెడ్డి ఏఎన్ఎం ఆశ అంగన్వాడీ టీచర్స్ రమణమ్మ త్రివేణి కవిత ఆయాలు ఓదెమ్మ వనమాల హాజరైనారు.

## బెల్ట్ షాపులపై నిఘా ఉంచాం

### చండూరు ఎస్సై వెంకన్న



నల్గొండజిల్లా, నేటిధాత్రి :
చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో బెల్టు షాపులపై నిఘా ఉంచినట్లు దాడులు జరిపి కేసులు విధిస్తామని చండూరు ఎస్సైవెంకన్న అన్నారు.సోమవారంఓ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చండూరు మండల వ్యాప్తంగా గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇకనైనా గ్రామాలలో బెల్టు షాపుల నిర్వాహకులు జాగ్రత్త వహించి, ఇకనైనా మానుకోవాలని లేనిపక్షంలోఎక్సైజ్ అధికారులతో కలిసి దాడులు జరిపి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామనివారు ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండాదేవాలయాల సమీపంలో, పాఠశాలల సమీపంలో సైతం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దాడులు జరిపే క్రమంలో బెల్ట్ షాపుల్లో దొరికిన మద్యం సీసాల పై స్టిక్కర్ల ఆధారంగా వారికి విక్రయించిన వైన్స్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని వారు అన్నారు.

## మంచిర్యాల నేటి నుంచి పలు రైళ్ల రద్దు



మంచిర్యాల, నేటిధాత్రి :
కాజీపేట - బల్లార్ష మధ్య రైల్వే ట్రాక్ పనుల నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి బల్లార్ష వరకు నడిచే పలు రైళ్లను నేటి నుంచి అక్టోబర్ 8 వరకు రద్దు చేశారు. మరి కొన్నింటిని దారి మళ్ళించారు. రైళ్ల రద్దుతో దసరా పండుగ నేపథ్యంలో మంచిర్యాల, కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలకు ప్రయాణ కష్టాలు ఎదురుకానున్నాయి. విద్యార్థులు,వ్యాపారస్థులు ఉద్యోగులు ప్రయాణాలకు ఆర్టీసీ పై ఆధారపడాల్సి ఉంటుంది.

## 18 ఏళ్ల లోపు బాలలను వేధిస్తే కఠిన చర్యలు

➤సుప్రీంకోర్టు జడ్జిమెంట్ పట్ల హర్షం వ్యక్తం చేసిన విజన్ సంస్థ
➤డైరెక్టర్ వంగరి కైలాష్ ....



రామాయంపేట (మెదక్) నేటిధాత్రి :
ఢిల్లీలోని జస్ట్ రైట్స్ సంస్థ నిర్వాహకులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా సుప్రీంకోర్టు ధర్మాసనం బాలల హక్కులపై, లైంగిక వేధింపులపై జడ్జిమెంట్ ని ఇవ్వడం జరిగిందని విజన్ సంస్థ డైరెక్టర్ వంగరి కైలాష్ సోమవారం నాడు ఆయన ఇక్కడ మాట్లాడుతూ... 18 సంవత్సరాలలోపు పిల్లలకి సంబంధించిన పోర్నోగ్రఫీ ఇంటర్నెట్ ద్వారా పిల్లల లైంగిక, అసభ్య ఫోటోలు,వీడియోలు, బ్రౌసింగ్లు డౌన్లోడ్ చేసినా, చుసినా, ప్రోత్సహించిన కూడా ఫోక్స్ చట్టం నేరం,వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఇది పోక్సోచట్టం ప్రకారము నేరము. కాబట్టి ఈ చట్టం దేశం మొత్తము అమలు చేయబడుతుందని,త్వరలోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు దేశం మొత్తం అన్ని కోర్టులకు చేరతాయన్నారు. బాలల విషయంలో ఇట్టి సంచలనమైన తీర్పు హర్షించదగినదని, ఇది బాలలకు ఒక వరంగా చెప్పవచ్చునని తెలిపారు. ఎందుకంటే ఈ ఫోటోగ్రఫీ అంతర్జాలంలో చూసి చాలామంది బాలల పైన లైంగిక వేధింపులు, లైంగిక చర్యలు హత్యలు ఎన్నో హింస కార్యక్రమాలు జరుగుతున్నాయని,కాబట్టి ఇప్పటివరకు దీని మీద ఏ రకమైన చట్టము లేకపోవడం వలన వీటికి హద్దు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రకారం ఇటువంటి చర్యలకు ఎవరు పూనుకున్న వారిపైన, చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని,విజన్ సంస్థ, జస్ట్ రైట్స్ సంస్థ కలిసి బాలల రక్షణ కోసం జిల్లాలో భాగస్వామ్య సంస్థగా విజన్ మెదక్ జిల్లాలో పనిచేస్తుందన్నారు.
ఈ యొక్క జడ్జిమెంట్ ను జిల్లా ప్రజలు, పిల్లల బాగు కోరే ప్రతి ఒకరు హర్షిస్థారని తెలిపారు.

## సింగరేణి కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



భూపాలపల్లి, నేటిధాత్రి :
కేంద్ర ప్రభుత్వం 44, కార్మిక చట్టాలను 4, కోడ్ లగా మార్చడానికి వ్యతిరేకిస్తూ బ్లాక్ డే భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5, ఇంక్లైన్ మొదటి షిఫ్టులో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మికుల నల్ల బ్యాడ్జీలు పెడుతూ నిరసన తెలపడం జరిగింది. కేటీకే 5, ఇంక్లైన్ గనిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 44 చట్టాలను 4 కోడ్ లగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ "బ్లాక్ డే" గా దేశంలోని అన్నిసంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. కేంద్రప్రభుత్వం 21 సెప్టెంబర్ పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించచేసుకోవడం దేశంలోని అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని కార్మికుల హక్కులు హరించడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ నల్లబ్యాడ్జీలతో వారు నిరసన తెలిపారు. అంకెల గ్యారడితో కార్మిక వర్గానికి అన్యాయం చేసిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు అదేవిధంగా లాభాలవాటాలో నికరలాభం మీద ఇవ్వాల్సిన 33% లాభాలను సంస్థ అభివృద్ధి కోసం 2200 కోట్లను తీసుకుని కేవలం 2490 కోట్ల రూపాయల వరకే 33% ఇచ్చి సింగరేణి కార్మికులను మోసం చేయడం హేయమని ఈ తతంగం అంతా గుర్తింపు, ప్రాతినిధ్యసంఘాల పుణ్యమేనని గెలిపించిన పాపానికి కార్మికులకు ద్రోహం చేయడం పాపమని వారన్నారు. 33% లాభాలవాటా రావల్సిన సింగరేణికార్మికులకు 16.9% మాత్రమే వర్తింపచేయడం ఘోరమని వారన్నారు. సింగరేణి విస్తరణ కోసం బకాయిలు 30 వేల కోట్లు అడగకుండా, మిగిలిన 67% నుండి చేసుకోవాలని చెప్పకుండా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి అమ్ముడుపోయాయని వారన్నారు. యువకార్మికుల చైతన్యం, ప్రశ్నించేతత్వమే సింగరేణి కార్మికులను కాపాడుతుందని యువతకు భరోసాగా ఎల్లప్పుడూ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (కార్మిక సంఘాల ఐక్యవేదిక) అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో (టి ఎస్ యు ఎస్) హెచ్ఎంఎస్ కార్మిక సంఘాల నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి ఈ శ్రీధర్ జూపల్లి మల్లేష్ పి చంద్రశేఖర్ వెంకటేష్ సంపత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు ఆవేదన



కొల్చారం, (మెదక్) నేటిధాత్రి :
ఓ మానవ లోకమా
మీకు విన్నపంతో తెల్పుతున్నాను
నన్ను ఎందుకు ఇంతలా వేధిస్తున్నారు
నేను చెట్టును అని చెప్పుకోవడానికి
సిగ్గుగా వుంది
ఏం పనులు చేస్తున్నారు మీరు
అడ్డ దిడ్డంగా అడవులనే
నాశనం చేస్తున్నారు
దానివల్ల మేము ఎంత క్షోభ పడుతున్నము
అంతెందుకు
మీకు మీరే మృత్యు గొయ్యి తవ్వుకుంటున్నారు
ఆ ఇసుమంత తెలివిలేకుండ వున్నారా
నన్ను నాశనం చేయడం ద్వారా
ఎన్ని మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి
ఎన్ని పక్షులు నామీద నివాసం వుంటున్నాయి
మీకు తెలియనిది ఏముంది
నానుండే కదా మీకు ప్రాణవాయువు లభిస్తుంది
మీ బిల్డింగులు కోసం
నన్ను బలిచేస్తున్నారు
ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకో
ఎండలో వెళ్ళినప్పుడు రోడ్డుపక్కన
వున్న నా నీడలోనే కదా సేద తీరేది
ఆ కల్పతరువు కిందే కదా కునుకు తీసేది
నాతో స్నేహం చేస్తే మీకే కదా మంచిది
అంతకు మించి నన్ను మరణ వేదనకు
గురి చేస్తున్నారు
నా దేహాన్ని దహనం చేస్తున్నారు
నీకు తినడానికి ఫలాలను ఇస్తున్న కదా
ఫలితం చూడకుండా పట్టింపు లేకుండా
నన్ను అంతం చేస్తున్నారు
ఇంత క్షోభ పెడుతున్న మీకు
చెట్లు వుంటే క్షేమం లేకుంటే క్షామం
అని తెలియడం లేదా
అన్ని పండగలకి నా పత్రాలనే
కదా ఉపయోగించేది
అవి ఎక్కడనుండి వస్తాయని
ఆలోచన లేదా
ఇకనైనా నీ పంతాన్ని మార్చి
ఎంచక్కా మొక్కలు నాటు
సంబురంగా ఆ చెట్టుకిందే సంబరాలు చేయు
అలా చేస్తే యావత్తు మిమ్మల్ని యాది చేస్తా
తీరిక లేకుండా పని చేస్తున్న నీవు
ఒక్కసారి నా కింద సేదతీరు
నీకు ప్రశాంతతను ప్రసాదిస్తాను
ఇకనైనా మమ్మల్ని నరకటం ఆపివేసి
మరిన్ని మొక్కలు నాటు
వినమ్రతతో చెప్తున్న.

-స్వామి (ఎం.ఏ, బి.ఈడి)

## మీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



చిట్యాల, నేటిధాత్రి :
భారతీయ జనతా పార్టీ చిట్యాల బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ జిల్లా ప్రముఖ్ డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషి ద ర్ రెడ్డి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మధ్యతరగతి అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా ఇస్తున్నటువంటి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిల్వాలని భారతీయ జనతా పార్టీకి మద్దతు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు ఇవ్వాలని తద్వారా మన దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవచ్చని మన దేశంలో కొన్ని శక్తులు దేశాన్ని ముక్కలుగా విభజించాలని చూస్తున్నాయని అవి గమనించి మనం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉన్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు ఇచ్చి అభివృద్ధిని చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ మండల ఉపాధ్యక్షులు గ జనాల రవీందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మైదామ్ శ్రీకాంత్ ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి ప్రభాకర్ గుర్రపు రవి సాదా సదానందం పరకాల రఘు కత్తుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు ప్రారంభం



భూపాలపల్లి, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, ప్రధానకార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు సామల శ్రీనివాస్ లు ఈ సందర్భంగా జనంసాక్షి, ప్రజాతంత్ర స్టాఫ్ రిపోర్టర్లు తడుక సుధాకర్, సారేశ్వర్ లకు సభ్యత్వాన్ని అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్, శ్యామ్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు మిత్రులు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, మిగతా జర్నలిస్టులు కూడా సభ్యత్వాన్ని తీసుకుని సహకరించాలని కోరారు. త్వరలోనే అన్ని మండలాల్లో కూడా పర్యటిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
24-09-2024 మంగళవారం



# అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు



**నిజాంపేట, నేటిధాత్రి :**
నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం నాడు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పసిపిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, పాఠశాల చైర్మన్ వడ్ల నర్మద, గర్భిణీ స్త్రీలు, పసి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరంగల్ కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ➢వరంగల్ నగర అభివృద్ధిని విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- ➢అండర్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లను పటిష్టంగా ఏర్పరచాలి.
- ➢పేదల ఇండ్లను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలి.
- ➢నగరాభివృద్ధికి ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.
- ➢ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**కాశిబుగ్గ, నేటిధాత్రి :**
వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని ఎంసిపియు(ఐ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈ క్రమంలో జనాభా పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరం అనేక సమస్యలతో సతమతమవుతున్నదని, పాలకులు మారిన, ప్రజా సమస్యలు తగ్గడం లేదని ప్రజా పోరాటాలే సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ఏరియా జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో, ఆశలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో వరంగల్ నగర ప్రజలకు ఒరిగింది శూన్యమని, కేవలం ఎన్నికల హామీలతో ప్రజలను మభ్యపెడుతూ అధికారం చేపట్టాక కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు, గత ప్రభుత్వం లాగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వరంగల్ నగర సమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ గ్రామంలో నగర ప్రజలు అంతర్గత రోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక అనేక అవస్థలు పడుతున్నారని దాంతోపాటు వేలాది మంది పేదలు తలదాచుకోవడానికి తమ స్థాయిలో ఇల్లు నిర్మించుకుంటే వాటిని రెగ్యులైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మరోవైపు కనీసం ఇంటి స్థలాలు లేక, కిరాయిలు కట్టలేక అవస్థలు పడుతున్న ప్రజలకు ఇంటి స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పినా కూడా వాటిని ఆచరణలో అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల ముందు వరంగల్ నగరాన్ని తెలంగాణలోనే హైదరాబాద్ తర్వాత పెద్ద పట్టణంగా తీర్చిదిద్దుతామని గత కేసీఆర్ వలే హామీ ఇచ్చిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎప్పటికైనా గత ప్రభుత్వానికి తగిలిన గుణపాటాన్ని గుర్తుతెచ్చుకొని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి, వరంగల్ నగర ప్రజల సమస్యలను పరిష్కరించి, సమగ్ర అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు అప్పనపురి నరసయ్య, స్థానిక నాయకులు ఆడెపు శంకర్, మార్కండేయ, కృష్ణ, ఆడెపు గణేష్, కొమ్మినేని రాజేందర్, దార శివ, దొంతుల రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామికి మొక్కలు సమర్పించిన ఎమ్మెల్సీ కోదండరాం





**భీమదేవరపల్లి, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకోడానికి వచ్చినాము ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణలో వ్యక్తిగతమైన మొక్కులు ఉండవు. ఊరు బాగుండాలి అందులో పాటు నేను బాగుండాలని కోరుకుంటాను. వీరభద్ర స్వామి మొక్కు దేనికోసం అంటే తెలంగాణ కోసం తెలంగాణ రావాలని ఈ తెలంగాణ ప్రజలు బాగుండాలని నిరంకుశ పాలన పోయినది ప్రజా పాలన బాగుంది ఈరోజు మొక్కులు సమర్పించడం జరిగింది. వీరభద్ర స్వామిని వారిని కోరుకున్నది ఒక్కటే తెలంగాణ అభివృద్ధి చెందాలి అందరూ వాటలు దక్కాలని స్వామివారిని కోరుకున్నాం ప్రభుత్వం 500 బోనాస్ సన్న వడ్లకు అందరికీ అంది మేలు జరగాలని కోరుకుంటున్నాను స్వామివారికి పూజలు సక్రమంగా జరగాలంటే అయ్యగార్లకు అవసరం తీర్చాలిఅయ్యగార్లకు కొందరు స్కేలు వచ్చాయి కానీ ఇంకా కొంతమంది మిగిలి ఉన్నారు కొన్ని సాంకేతికమైన ఇబ్బంది వలన ఫస్ట్కు జీతాలు వస్తలేవు వీరికి ఫస్ట్ జీతాలు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని విన్నపాలు అందించాలని చెప్పి అయ్యగార్లు నాకు పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఆ పత్రాన్ని కూడా సీరియస్గా తీసుకొని ఎండోమెంట్ శాఖావారిని మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో తెలియజెప్పి వారికి కూడా న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వాగ్దానం చేస్తున్నాను అక్రమంగా చెరువులో ప్రభుత్వ భూములు ఆక్రమించడం మంచిది కాదు ఖమ్మం ప్రభుత్వ భూములను పబ్లిక్ సంస్థను ఆక్రమించడం మునుగుడుకు కారణం అదే నాలను కాపాడకపోతే చెరువుల అక్రమనకు తొలగించకపోతే అందరికి నష్టం ఉమ్మడి వనరులను కాపాడాలి హైడ్రా సంస్థకు చట్టబద్ధత కల్పించాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఆహ్వానిస్తున్నాం రాజకీయాలు మారాలి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి ప్రజల కేంద్రంగా పాలన సాగాలి ఆర్వోఆర్ బిల్లును చదివినాము చట్టాన్ని మార్చడం మంచి పరిణామం ధరణి వలన తలెత్తిన సమస్యల పై మాకు అవగాహన ఉంది. క్షేత్రస్థాయి ధరణి అమలైనప్పుడు 150 గ్రామాలను అధ్యయనం చేశాం ధరిని తప్పులు సరిచేయాలని డిమాండ్ తో ఆందోళన చేశాం 23 రకాల తప్పులు దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న బిల్లు ఎట్లా ఉందని ఒక అవగాహనకు వస్తున్నాం ధరణి లోపం వారు ఎంట్రీ చేసేటప్పుడు తప్పుడు జరిగినాయి.

# వ్యవసాయ మార్కెట్ ప్రమాణ స్వీకరానికి ఆహ్వానం

**ముఖ్య అతిధులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**



**పరకాల, నేటిధాత్రి :**
29ఆదివారం రోజున పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరించడం జరుగుతున్నదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కనున్నారు. కావున శాయంపేట, నడికూడ, పరకాల మండలల గ్రామాల నుంచి మరియు పరకాల టౌన్ నుంచి రైతులు, రైతు సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘ నాయకులూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాగరని మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు.

# వరంగల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షపదవి గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలి

**తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్**



**"నేటిధాత్రి" వరంగల్ :**
తెలంగాణలో నూతనంగా నియమించబోతున్న జిల్లా అధ్యక్ష పదవి జిల్లాలో అత్యధిక జనాభా గల గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు అలాగే గత పది సంవత్సరాలుగా వరంగల్ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా తీవ్ర అన్యాయం జరిగిందని గత 10 సంవత్సరాలలో రెండు దఫాలుగా కార్పొరేషన్ ఎన్నికలు జరిగితే గౌడ సామాజిక వర్గానికి ఒక్క టికేటు కూడా కేటాయించకుండా గత ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇచ్చి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో పబ్బం గడిపే నాయకులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా పార్టీ కోసం ఆస్తుల అమ్ముకొని పార్టీ పిలుపుమేరకు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండి ఉద్యమించి కేసుల పాలైన కాంగ్రెస్ ఉద్యమకారులను గుర్తించి వారికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించాల్సిందిగా తెలంగాణ గౌడ యువజన సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ కోరారు దీనిపై రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ని కలసి జిల్లాలో 10 సంవత్సరాలుగా జరిగిన అన్యాయంపై వివరిస్తానని తెలియజేసినారుతెలియజేసినారు.

# జాతీయ సేవ పథకంపై అవగాహనా సదస్సు





**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో జాతీయ సేవ పథకంపై అవగాహనా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాలలో రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఉన్నాయని విద్యార్థులు ఈ జాతీయ సేవ పథకంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా వాలంటీర్లు క్రమశిక్షణ, న్యాయకత్వ లక్షణాలు పెంచుకొని సామజికసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ ఎం.రాంబాబు, డాక్టర్.డి.సంధ్యలు జాతీయ సేవ పథకం యొక్క చారిత్రక నేపథ్యం అలాగే దాని యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భైరి సత్యనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్.కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్.ఎం సోమయ్య మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్, అధ్యాపకులు ఎం.ఎం.కే.రహిముదిన్, డాక్టర్.భద్రు భూక్య, డాక్టర్.జె.రాజీరు, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డాక్టర్.బి.గాయత్రి, బి.వీరన్న, బి.గ్లోరి, ఆర్.మాధవి, నిజాము, డాక్టర్. భార్గవి, రాకేష్, లక్ష్మి, జి.అనిత, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, నేటిధాత్రి :**
మల్లక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొమ్మటి దాసు, రాజు తండ్రి దొమ్మటి సమ్మయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మల్లక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షులు మనూరి రాజు, మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మటి చార్లేస్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మాజీ కౌన్సిలర్ లక్కము శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, దొమ్మటి కృష్ణకాంత్., ఉడుత సంపత్, మహమ్మద్ అలీ, గంగోజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
రేగొండ మండలం, పోచంపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే పాడి మల్లారెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్ని, వారి చిత్రపట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.
ఈ కార్యక్రమంలో రేగొండ మండల పార్టీ ప్రెసిడెంట్ అంకం రాజేందర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, భూపాలపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పోచంపల్లి మాజీ సర్పంచ్ నల్ల భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, యూత్ అధ్యక్షుడు రాజేందర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే శరణ్యం

**ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ.**





**నర్సంపేట, నేటిధాత్రి :**
మహిళలను పట్టిపీడుస్తున్న సమస్యల పరిష్కారానికి మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే ఏకైక పరిష్కారమని ఆ దిశలో మహిళా ఉద్యమాలను క్షేత్రస్థాయిలో చేపట్టాలని ఏఐఎఫ్ డిడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా విస్తృత సమావేశం గటికె మమత, తుత్తరు రాజక్కల అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వంగల రాగసుధ మాట్లాడుతూ మానవజాతి సృష్టికి మూలమైన మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అణిచివేస్తున్న పురుషాధిక్య సమాజంలో మహిళ హక్కులను కాలరాస్తూ, పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను నిలదీసే విధంగా సమాజంలో సగభాగమైన మహిళా లోకం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలో అన్ని రంగాలలో 50 శాతం మహిళ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనువాద పాలకులు మహిళలను వంటింటి కుందేలుగా అంగట్లో సరుకులుగా చిత్రీకరించి స్వేచ్ఛ సమానత్వం లేకుండా మూఢత్వంలోకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దేశంలో పెరిగిపోతున్న లైంగిక దాడులు, హత్యలు, ఆడవాళ్లకు పెనుసవాలుగా మారాయని మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా ధైర్యంగా ముందుకు సాగే ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలని అందులో భాగంగానే ఏఐఎఫ్ డిడబ్ల్యు క్షేత్రస్థాయిలో మహిళలను చైతన్య పరుస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజానాట్యమండలి, విద్యార్థి సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్, కన్నం వెంకన్న, కొత్తకొండ రాజమౌళి, మార్త నాగరాజు, మహిళా సంఘం జిల్లా నాయకులు గటిక జమున, పేరబోయిన రమ, మంద మల్లికాంబ, మార్త సుధ, జన్ను జమున, గడ్డం స్వరూప, చొప్పరి పద్మ, పెండ్యాల లలిత, మామిండ్ల వీరలక్ష్మి, ఈక యమున, గణిపాక బిందు, ఈసంపెల్లి గీత, తదితరులు పాల్గొన్నారు.

# గోండి లిపి పండితుడు కోట్నాక్ జంగు కన్నుమూత



**డెస్క్, నేటిధాత్రి :**
గోండిలిపి పండితుడు కోట్నాక్ జంగు (86) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆదిలాబాద్ (%ఱ%) నార్నూర్ (మ) గుంజాల గ్రామంలో ఆయన తుదిశ్వాస విడిచారు. పూర్వీకుల నుంచి గోండిలిపి నేర్చుకున్న ఆయన లిపికి సంబంధించిన ప్రతులు దాచారు. గోండు చిన్నారుల కోసం గోండి-తెలుగు వాచకాలను ప్రచురించి విద్యాబోధన చేశారు. 2014లో గుంజాలలో గోండిలిపి అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయడంలో జంగు ప్రముఖుడు. ఆయన మృతిపై గోండు పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దార్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, రాచకొండ రఘు, రామాలయం కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, బండి శివకుమార్, సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను, షబ్బీర్, కుసుమ చెన్నకేశవులు, జక్కుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను రక్షించుకుందాం

- ➢నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుదాం.
- ➢సీఐటీయు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి.



**కాశిబుగ్గ, నేటిధాత్రి :**
కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్న దానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 23న బ్లాక్ డే కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీమాబాద్ ప్రాంతంలోని ఎస్ఆర్ఆర్ తోట ఎస్బిఐ బ్యాంకు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ పట్టుకొని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2019 సంవత్సరంలో వేతనాల కోడ్ ను, 2020లో ఐ ఆర్ కోడ్ను ఓ ఎన్ హెచ్ కోడ్ ను, సామాజిక భద్రత కోడ్ మొత్తము నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిందన్నారు. అంతకుముందు కార్మికులకు ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, విదేశీ, స్వదేశీ పెట్టుబడుదారులకు, యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను కట్టబెట్టే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. తద్వారా కార్మిక వర్గానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరపకుండా యాజమాన్యాల కు కొమ్ముకాస్తు గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లను రద్దు చేస్తూ, రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిగిన, సమరశీల ఉద్యమాలు జరిగిన కూడా బిజెపి ప్రభుత్వం కార్మికుల ప్రాణాలు, పోరాటాలను లెక్కచేయకుండా 2024 పార్లమెంట్లో ఎన్నికల సందర్భంలోనూ, వామ పక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా రద్దు చేయాలని వ్యతిరేకించినప్పటికీ కూడా బిజెపి పార్టీ కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించుకుందని ఆయన అన్నారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లను అమలు చేసేందుకు రూల్స్ తీసుకొచ్చిందని, కొన్ని రాష్ట్రాల్లో అమలు చేయడం కోసం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. కార్మిక వర్గం హక్కులను ఉరితాల్లుగా మార్చే విధంగా బిజెపి ప్రభుత్వం కొనసాగించే దశలో ఉందని అన్నారు. మారిన లేబర్ కోడ్ లను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం రైతాంగం వ్యతిరేకిస్తూ 2024 సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించాలని కేంద్ర, కార్మిక సంఘాలు నిర్ణయించాలని, అందులో భాగంగానే ఈరోజు ఈ ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగిందని అన్నారు. అందుకోసమే మహిళా కార్మికులు హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం, తదితర అనేక ప్రాథమిక హక్కులను భంగం కలిగించే ఈ లేబర్ కోడ్ లను నిరసిస్తూ కార్మికులు వేలాది మంది పాల్గొని వీటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు.

కార్మికులు హక్కుల కోసం 8 గంటల పని దినాల కోసం ప్రాణత్యాగాలు చేసి, పోరాటాలు చేసి, హక్కులను సాధించుకుంటే ఈరోజు బిజెపి వాటిని కాలరాసి కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఒక పక్క భారతదేశంలో నిత్యవసరాల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేసి కార్మికులకు కనీస వేతనం పెంచకుండా ఇబ్బందుల పాలు చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. అందుకోసమే మనం బ్రతకడం కోసం కనీస వేతనాలు నెలకి 26 వేల రూపాయలు వేతనం కావాలనీ, కార్మిక హక్కులను రక్షించుకోవాలనీ, 8 గంటల పని దినాలను అమలు చేసుకునేందుకు పెద్ద ఎత్తున బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత



**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్ గాంధీ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దవాఖానలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్యతోపాటు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మాగంటి గోపీనాథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. పోలీసు వాహనాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు.
గాంధీ సహా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి నిపుణులైన డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించింది. ఇందులో భాగంగా గాంధీ దవాఖానను పరిశీలించాల్సి ఉన్నది. అయితే కమిటీ పర్యటనను కాంగ్రెస్ సర్కార్ అడ్డుకున్నది. రాజయ్య సహా కమిటీ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనేక నిర్బంధాల నడుమ గాంధీ దవాఖానకు చేరుకున్న కమిటీ సభ్యులతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నుంచి బయటకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. ఇదిలావుంటే గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా అంటూ ట్వీట్ చేశారు..నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో సీఎం చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి పిచ్చి పనులను సీఎం మానేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.
కాగా.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీని నియమించింది. ఈరోజు ఉదయం 10 గంటలకు గాంధీ ఆస్పత్రికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే సంజయ్, మెతుకు ఆనంద్ వెళ్లాల్సింది. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు కమిటీ మెంబర్స్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు. తమను పోలీసులు అడ్డుకుంటున్నారని, హౌజ్ అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు ఆరోపించారు. . వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. త్రిసభ్య కమిటీలో ఆనంద్ సభ్యుడిగా ఉన్నారు. గాంధీ ఆసుపత్రికి వెళ్లనీయకుండా ఆనంద్‌ను పోలీసులు ఇంట్లోనే ఉంచారు. విషయం తెలిసిన కార్యకర్తలు భారీగా ఆనంద్ ఇంటి వద్దకు చేరుకుంటున్నారు. ఇంట్లోకి పోలీసులు వెళ్లకుండా కార్యకర్తలు అడ్డంగా కూర్చున్నారు. మరోవైపు ఆనంద్ ఇంటి చుట్టూ పోలీసులు పహారాకాసారు.

# పంటలు ఎండుతున్న కానరాదా

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పంటలు దెబ్బతింటున్నా, ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైఫల్యం వల్ల ఎండిపోతున్న పంట పొలాలపై మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.తలాపున సముద్రం ఉన్న చేప పిల్లలు నీటికి ఏడ్చినట్లు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. 22 రోజులైన కాల్వకు గండి పూడ్చడం చేతకాగ.. రైతుల పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండపెడుతుందన్నారు. పాలేరు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని రైతులు ఎన్ఎస్పీ ఆఫీసులను ముట్టడి స్తున్నారు. పార్టీలకతీతంగా ధర్నా చేస్తున్న ప్రభుత్వం నిద్రపోతున్నదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 9 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 3 లక్షల ఎకరాల పంటలు ఎండబెడుతారా.. అని కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒకవైపు కృష్ణా నది నిండు కుండలా ఉన్నప్పటికీ.. పంటలన్నీ ఎండిపోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్‌కు కూల్చివేతలు తప్ప పూడ్చివేతలు రావా.. అని హరీశ్‌రావు నిలదీశారు.
గతేడాది నీరు లేక పంటలు ఎండిపోయాయి. మరి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేతికాని తనం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని హరీశ్‌రావు తెలిపారు. మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు గండి పడిన కాలువ పక్క నుంచే వెళ్తున్నారు. 22 రోజులైనా గండిపూడ్చాలని సోయిలేదా..ఆకాశాన్ని దించుతాం, సూర్యుడిని వంచుతాం అనే డైలాగులు కొడుతున్న రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు కాల్వ గండి పూడ్చాడం చేతకాదా? అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టడం వచ్చుగానీ.. రైతులకు నీరు ఇవ్వడం రాదా? కాంగ్రెస్‌కు రైతుల పట్ల జాలి, దయ లేదా..? అని నిలదీశారు. వరదల్లో కొట్టుకుపోయిన పంటలకు నష్టం పరిహారం ఇవ్వరా? కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు కన్నీళ్లు తూడ్చుడం కాదు.. కన్నీళ్లు పెట్టిస్తుంది. ఎకరాకు రూ. 25 వేలు సాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. వరద నష్టం వల్ల సాగర్ పరివాహక ప్రాంతాల్లో వల్ల 60 వేల ఎకరాలు, కాంగ్రెస్ నిర్వాకం వల్ల లక్ష ఎకరాలు పోయినట్లు ప్రాథమిక అంచనాలో తేలిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నీరు ఇచ్చినా



పంటలు చేతికొచ్చే పరిస్థితులు లేవు. ఆగస్టు 15వ తేదీ ముఖ్యమంత్రి రేవంత్ ఖమ్మం జిల్లాలో సీతారామా ప్రాజెక్టు ప్రారంభించి, సీఎం, మంత్రులు డైలాగులు కొట్టింద్రు. 70 రోజుల్లో ప్రాజెక్టును పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్నారు. మరి సీతారామా ప్రాజెక్టు ద్వారా దిగువన ఉన్న పాలేరుకు నీరు ఎందుకు ఇవ్వట్లేదు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున మేం ఖమ్మం జిల్లాకు వెళ్తాం.. రైతులకు మనోధైర్యం చెబుతాం అని హరీశ్‌రావు తెలిపారు. దాడులకు బీఆర్ఎస్ భయపడదు. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తే మాపై దాడులు చేసింద్రు.. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదు. పోలీసులు అతి ఉత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం జరిగిందో మనం చూసాం. పోలీసు అధికారులు చట్టాలకు లోబడి పనిచేయాలి ప్రభుత్వాలకు లోబడి కాదు. ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాతో హైడ్రామా చేస్తుంద్రు. లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోతుంటే, లక్షల మంది చికెన్ గున్యా, డెంగీ వంటి విషజ్వరాలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ - వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు; ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు.
క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు. క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్-మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్-అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.

# కాంగ్రెస్ తొత్తులుగా పోలీసులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వానికి కొందరు పోలీస్ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని.. ఏపీ తరహా పరిణామాలు ఎదుర్కోవటానికి పోలీసులు సిద్ధంగా ఉండాలంటూ మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి ఘటనకు సంబంధించి మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా ఏపీ పోలీస్‌శాఖలో జరిగిన పరిణామాలను మాజీ మంత్రి గుర్తుచేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో ఏమైందో పోలీస్ అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. చట్టాలకు లోబడి మాత్రమే పోలీసులు పనిచేయాలని హితవుపలికారు. బీఆర్ఎస్ క్యాడర్‌పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదన్నారు. కొందరు పోలీసు అధికారాలు తీరు మార్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ\లజీనిబిర ఖీ\టటా) హయాంలో గుండాయిజం పెరిగిపోయిందన్నారు. అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో 2 వేల అత్యాచారాలు జరిగాయన్నారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీదకు వెళ్ళి దాడి చేయటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై హరీష్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా ఫిరాయింపులపై కాంగ్రెస్ బుకాయింపులు మానుకోవాలన్నారు. అబద్ధం అతికేటట్టు ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలుసుకోవాలని హితవుపలికారు. ఫిరాయింపులపై మంత్రి శ్రీధర్ బాబు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారన్నారు. మర్యాదపూర్వకంగా అయితే సీఎంను పార్టీ మీటింగ్‌లో కలుస్తారా? అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సొంత నియోజకవర్గానికి సీఎం వస్తే.. ప్రకాష్ గౌడ్ ఎందుకొచ్చినట్లు అని అడిగారు. కాంగ్రెస్ నీతిని ప్రజలు గమనిస్తున్నారని. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కు శిక్ష తప్పదని హరీష్‌రావు హెచ్చరించారు.

# కావూరి హిల్స్‌లో ఆక్రమణ కూల్చివేత

## కోర్టు ఆదేశాలు ఉన్నాయన్న కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్‌లో హైడ్రా ఆక్రమణల కూల్చివేతలు కొనసాగు తున్నాయి. మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. కావూరి హిల్స్‌లోని పార్కు ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొలగించారు. పార్కులో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అకాడమీ నిర్మాణాలను తొలగించారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు. మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

# కూల్చివేతలు ఆపండి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్‌గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న
పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.

# నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్(ంంఖ) ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్



అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ డంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజ్రీవాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ ఐదు సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు(రామాయణంలో) భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా - రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కాంగ్రెస్ - కేసీఆర్‌కు పొంగులేటి మధ్యవర్తిత్వం నిజం కాదా..

**హైదరాబాం,నేటిధాత్రి:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతుందే కాంగ్రెస్ పార్టీ అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీ వేణు గోపాల్ దగ్గర కేసీఆర్ కుటుంబం చేసుకున్న ఒప్పందంపై మాట్లాడాలన్నారు. "అటు కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు, ఇటు రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యవర్తిత్వం చేస్తూ కాపాడుతుంది నిజం కాదా.. కాంగ్రెస్ ఇప్పటి వరకు బీఆర్ఎస్‌పైన ఈడీ విచారణ, సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశాలు ఇవ్వడం లేదు. సీబీఐ విచారణ నేరుగా రాష్ట్రంలో చేయడానికి వీలు లేదని జీవో తెచ్చింది బీఆర్ఎస్ కాదా" అని ప్రశ్నించారు.
"బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ నా మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. ప్రజా సమస్యలపై బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. శాసనసభలో నేను మాట్లాడింది ప్రజలు విన్నారు. రాష్ట్రానికి సీబీఐ వచ్చే రోజు దగ్గర్లోనే ఉంది. ధరణి, కాళేశ్వరం, విద్యుత్‌లతో అనేక అంశాల్లో బీఆర్స్ చేసిన అవినీతి బయటకు రాబోతుంది. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పరిశీలిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే 24 గంటల్లో సీబీఐ దించుతాం. డ్రామా రావు డ్రామాలు ఆపితే బాగుంటుంది'' అంటూ మహేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు.

### వారికి ఇదే నా ఛాలెంజ్...

ఇటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పగిస్తూ ప్రజా ధనం వృధా చేస్తున్నారని



మండిపడ్డారు. దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారన్నారు. ఇది ప్రాఫిట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అవునా.. కదా అని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో టెండర్లు అన్నీ రాఘవ కంపెనీకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని.. ఇంకా కొన్ని మేఘ కంపెనీకి ఇచ్చారని తెలిపారు. ఈ రెండు కంపెనీలకు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల వరకు కాంట్రాక్ట్ వర్క్‌లు ఇచ్చారన్నారు. ఇలా విచ్చల విడిగా కాంట్రాక్టులు ఇచ్చుకుంటూపోతున్న పొంగులేటిని ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన గంట పాటు మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు.
"పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, కేటీఆర్‌లకు నేను ఛాలెంజ్ చేస్తున్న. స్టేట్‌లో కాంట్రాక్టులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పంచుకోవడం వాస్తవం కాదా. ఇది నేను నిరూపిస్తే మీరు దేనికి సిద్ధం. లేదంటే నేను అయినా నా పదవికి రాజీనామా చేస్తా. హైడ్రా సంగతి, ఇతర కమీషన్‌ల సంగతి నేను తెలుస్తా. లేదంటే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా. అనేక అంశాలపై నేరుగా ముఖ్యమంత్రికి బహిరంగ లేఖలు రాశాను. కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చాను" అని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

# వరద బాధితులకు సహాయార్థం

హైదరాబాద్,నేటిధాత్రి:
బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే వారిని ఆదుకునేందుకు సినీ హీరో, సూపర్ స్టార్ మహేశ్ బాబు ముందుకు వచ్చారు. ఇప్పటికే ఆయన ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెరో రూ.50లక్షల చొప్పున ప్రకటించారు. ఈ మేరకు ఇవాళ(సోమవారం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దానికి సంబంధించిన రూ.50లక్షల చెక్కును అందజేశారు. అలాగే ఏఎంబీ మాల్ తరఫున మరో రూ.10లక్షలు అందజేశారు. దీంతో ఆయన తెలంగాణకు మొత్తంగా రూ.60లక్షలు ఇచ్చినట్లు అయ్యింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్ చెక్కు అందజేశారు. మహేశ్ బాబుతోపాటు ఆయన సతీమణి నమ్రత శిరోద్కర్ కూడా ఉన్నారు. వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన సీఎం ఇద్దరినీ శాలువాతో సన్మానించారు.

**మహేశ్ లుక్ వైరల్..**

అయితే చెప్పిన దాని కన్నా అదనంగా మరో రూ. 10లక్షలు ఇవ్వడంపై ఆయన ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్ బాబు తన మంచి మనస్సును మరోసారి చాటుకున్నారని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే ఆయన చాలా మంది పిల్లలకు గుండె ఆపరేషన్లు సహా పలువురిని ఆదుకున్నారని గుర్తు చేసుకుంటున్నారు. తమ అభిమాన నటుడికి మంచి మనసు ఉందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహేశ్ బాబు కొత్త లుక్ వైరల్ అవుతోంది. డైరెక్టర్ రాజమౌళితో మహేశ్ చేస్తున్న '[illegible] 29' సినిమా కోసం సూపర్ స్టార్ నయా లుక్‌లో కనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈసారి భారీ విజయం ఖాయమంటూ ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

**నేను మీకు పెద్ద ఫ్యాన్..**

సీఎం రేవంత్ రెడ్డిని మహేశ్ బాబు దంపతులు కలిసిన సందర్భంలో సీఎం ఇంటి వద్ద ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. అదే సమయంలో రేవంత్ రెడ్డిని కలిసేందుకు తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అక్కడికి వచ్చారు. అయితే మంత్రిని చూసిన నమ్రత ఆమె వద్దకు వెళ్లారు. మిమ్మల్ని కలవడం సంతోషంగా ఉందని, నేను మీకు పెద్ద ఫ్యాన్ అంటూ సీతక్కకు చెప్పారు. అనంతరం మంత్రితో కలిసి పలు ఫొటోలు దిగారు. మంత్రి సీతక్క, నమ్రతకు సంబంధించిన ఫొటోలు సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# తిరుమల ఆలయంలో శాంతిహోమం



తిరుమల,నేటిధాత్రి:
శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరిగింది.
కాగా శ్రీవారికి నిర్వహించే అర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒకరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూంది పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం టీటీడీ ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టున్నామని. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేపట్టామని అన్నారు. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండరీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించామని అన్నారు. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేపట్టామని ఈవో శ్యామలరావు వివరించారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే





న్యూఢిల్లీ,నేటిధాత్రి:
చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న
28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. పోర్నోగ్రఫీకి అలవాటుపడిన యువతను శిక్షించడం కన్నా వారిని సరైన మార్గం వైపు నడిపించడంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై పలు ఎన్జీవోలు, చిన్నారుల సంక్షేమ సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం.. హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. సదరు యువకుడిపై క్రిమినల్ చర్యలను పునరుద్ధరించింది.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు సిద్ధం

అమరావతి,నేటిధాత్రి:
కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.
అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్‌భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

అమరావతి,నేటిధాత్రి:
తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వేంకటేశ్వరుడిపై విశ్వాసంతో భక్తులు ఆస్తులు ఇచ్చారని, వాటిని నిరర్థక ఆస్తులంటూ గత తితిదే పాలకమండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం తితిదే ఆస్తులకు, భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా? లేదా? అనే కోణంలో విచారణ అవసరమన్నారు. శ్రీవాణి ట్రస్టుకు వచ్చిన విరాళాలు, ఖర్చుల లెక్కలను, స్వామివారి ఆభరణాలను పరిశీలించాలన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తితిదేకు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు ఇలా చాలా రాష్ట్రాల్లో స్థిరాస్తులు ఉన్నాయి. ముంబయి, హైదరాబాద్ నగరాల్లో భవనాలు ఉన్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆస్తులను గత పాలకమండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు వస్తున్నాయి. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ క్రమంలో గత పాలక మండళ్ళు తితిదే ఆస్తులు విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా తిరుమల శ్రీవారికి కొన్ని శతాబ్దాలుగా రాజులు, భక్తులు నగలు, ఆభరణాలు అందజేశారు. వాటి జాబితాను కూడా పరిశీలించి, వాటి పరిస్థితిని కూడా గణించాలని తితిదే అధికారులకు సూచిస్తున్నాను. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి రూ.10,500 తీసుకున్నారు. ఇందులో బిల్లు రూ.500కే ఇచ్చారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్ళు ఎటు మళ్లించాయో కూడా విచారించాలని ఇప్పటికే సీఎంను కోరా. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మించేస్తామని అప్పటి పాలకులు చెప్పారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? ఎంత మేరకు శ్రీవాణి ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాల్సిన అవసరముంది. కేవలం తితిదే మాత్రమే కాదు.. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలో సమీక్ష అవసరమని చంద్రబాబుకు సూచిస్తున్నా. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉంది. ఆయా వివరాలు భక్తులకు అందుబాటులోకి వస్తే దేవుడి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండటంతోపాటు, ఆలయాల పాలక మండళ్ళు జవాబుదారీతనంతో పని చేస్తాయి. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



# ఏ పరీక్షకైనా సిద్ధం

తిరుమల,నేటిధాత్రి:
టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఏపీ పోలీసులు ఇవాళ(సోమవారం) అదుపులోకి తీసుకున్నారు. అఖిలాండం వద్ద కరుణాకర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని.. అతని వాహనంలోనే తిరుపతికి తరలించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... కొద్ది రోజులుగా తన మనస్సు తల్లడిల్లిపోతోందని.. తాను ఏ తప్పు చేయలేదని... ఏ పరీక్షకైనా సిద్ధమని కరుణాకర్ రెడ్డి చెప్పారు.
తన హయాంలో ఏదైనా తప్పు చేసి ఉంటే.. తాను.. తన కుటుంబం నాశనం అయిపోతామని కరుణాకర్ రెడ్డి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు కరుణాకర్ రెడ్డి యత్నించారు. లడ్డూలు కలంకితమైందని.. కలుషిత రాజకీయ మనుషులు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ సమయంలో కరుణాకర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పాఠశాలకు వాసవి క్లబ్ ఉచితంగా డిక్షనరీల పంపిణీ

నడికూడ,నేటిధాత్రి:
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికూడ లో వాసవి క్లబ్ హన్మకొండ వారు ఉచితంగా డిక్షనరీలు,నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు వాసవి క్లబ్ హనుమకొండ వారు మా పాఠశాలలో దాదాపు 50 మంది విద్యార్థులకు డిక్షనరీలు,నోట్ బుక్స్ దాదాపు రూపాయలు 5000 వేల విలువ గల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ హనుమకొండ ప్రెసిడెంట్ ఇరుకుల్ల శ్రీనివాస్,జిల్లా కేబినెట్ ట్రెజరర్ పబ్బతి నాగభూషణం,రీజనల్ చైర్మన్ మాదంశెట్టి సంపత్,మాజీ ప్రెసిడెంట్ ఐత వెంకటేశ్వర్లు, సెక్రటరీ గౌరిశెట్టి శ్రీనివాస్, పాఠశాల విద్యా కమిటీ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపెళ్ళి స్రవంతి,పాఠశాల ఉపాధ్యాయ బృందం దొంతుల శ్రీనివాస్,ఆర్. సుమలత,డి.శ్రవణ్ కుమార్, జి.శ్రీనివాస్ రెడ్డి,ఆర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదే కాకుండా పాఠశాలకు సరస్వతి విగ్రహాన్ని,మినరల్ వాటర్ ప్యూరిఫైయర్ కూడా ఇస్తామని వాసవి క్లబ్ హనుమకొండ వారు హామీ ఇచ్చారు.

# గురుకులాలాలకు ప్రభుత్వ స్థలం గుర్తించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

## ఏబిఎస్ ఎఫ్,స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వినతి పత్రం



హనుమకొండ, నేటిధాత్రి :
అనంతరం ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... వరంగల్ జిల్లా పరిధిలోని ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలు, సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు ,మంచినీటి సౌకర్యం,మరుగు దొడ్లు లేకపోవడం వలన విద్యార్థులు లు తీవ్ర ఇబ్బందులు పడుతూ విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు ప్రతి నెలకు ఒక్కొక్క గురుకుల పాఠశాల కు అద్దె భవనానికి ప్రభుత్వం లక్షకు పైచిలుకు అద్దె చెల్లించినప్పటికీ విద్యార్థులకు సరైన వసతులు కేటాయించలేక పోతున్నారని అన్నారు. కావున వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలల కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ నీ కోరగా ఇట్టి విషయంపై వెంటనే స్పందించి వరంగల్ జిల్లా పరిధిలోని నర్సంపేట పరకాల,వర్ధన్నపేట, ప్రాంతాలలో ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో గురుకుల పాఠశాల కళాశాల లకు సొంత సొంతభవనాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని అన్నారు... గురుకులాల పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కి ఏ బి ఎస్ ఎఫ్, స్వేరోస్ ఇంటర్నేషనల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో శనిగరాపు సాజన్,రాజేందర్ తదితరులు ఉన్నారు.

# తిరుమల పవిత్రతను సవాల్‌గా తీసుకోవాలి !





డెస్క్‌నేటిధాత్రి:
తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కాస్తా రాజకీయ విమర్శలకు దారితీయడం దారుణం. నిజానికి ఇక్కడ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కోట్లాది మంది హిందువులను దారుణంగా మోసం చేశారు. జగన్ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందన్న విషయం తేలినందున..ఎవరు కల్తీ చేశారో..గుర్తించాలి. ఆ సంస్థపై చర్య తీసుకోవాలి. కల్తీ నెయ్యి సరఫరా జరుగుతున్నదని తెలిసీ ఎందుకు ఇలా చేశారన్నది కూపీ లాగాలి. హైందవేతరులు టిటిడి ఛైర్మన్‌గా ఉన్నందున వారికి దేవుడిపైనా, ఆలయ పవిత్రతపైనా పెద్దగా పట్టింపులు, నమ్మకాలు లేకపోవచ్చు. ఇప్పుడు చంద్రబాబు తిరుమల విషయంలో ఓ ప్రత్యేక చట్టం చేసి పవిత్రతను కాపాడేందుకు రంగంఓలకి దిగాలి. హైందవేతరులు ఎవరు కూడా తిరుమల బోర్డు ఛైర్మన్లుగా, సభ్యులుగా ఉండకుండా చట్టం తీసుకుని రావాలి. తిరుమలకు సంబంధించినంత వరకు అన్యమత ఉద్యోగులు అక్క పనిచేయకుండా నిర్ణయం తీసుకోవాలి. అలా ఎవరైనా ఇప్పటికీ ఉంటే వారిని పంపించి వేయాలి. తక్షణ కర్తవ్యంగా ఈ పనిచేసి దెబ్బతిన్న భక్తుల మనోభావాలకు ఉపశమనం కలిగించాలి. ఇక నెయ్య విషయంలో కూడా తిరుమల మరో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దేవదేవుడికి కోట్లాది రూపాయల సంపత్తి ఉంది. గోశాలలు ఉన్నాయి. గోవులు ఉన్నాయి. భక్తులు గోవులను దానం చేయడానికి సిద్దంగా ఉన్నారు. అందువల్ల టిటిడి ఆధ్వర్యంలో గోశాలలను నిర్వహించాలి. ప్రత్యేక నెయ్యి, పాల ఉత్పత్తులను తయారు చేసుకునే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. దీంతో గో సంరోణ కూడా జరగగలదు. తిరుమల శ్రీనివాసుడికి డబ్బుల కొదవ లేనందున గోవుల పెంపకం పెద్ద కష్టమేమీ కాదు. శ్రీవారి లడ్డూకున్న పవిత్రతను కాపాడేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకోవాలి. తిరుమల ప్రసాదాల నాణ్యత పెంచాలి. ఆచారాలను మరింత పకడ్బందీగా కొనసాగించాలి. రాజకీయాలకు దూరంగా తిరుమల వ్యవహారాలను నడించాలి. తిరుమలో లడ్డూ మొదలుకుని ఏ ప్రసాదం రుచి చూసినా..అద్భుతంగా



ఉంటుంది. అది మరోచోట దొరకదు. కానరాదు. ఇదంతా ఆ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి మహత్యం అని శ్రీవారి భక్తులు విశ్వసిస్తారు. శతాబ్దాలుగా తన ప్రాశస్త్యం నిలుపుకొంటూ వచ్చిన లడ్డూను నాణ్యతను గత జగన్‌రెడ్డి ప్రభుత్వం దెబ్బతీయగలిగింది. వారి స్వార్థం కోసం తిరుమలను దుర్వినియోగం చేశారు. టిటిడి ఛైర్మన్లుగా క్రిష్టియన్లను నియమించినా సనాతన హిందూ ధర్మ సంస్థలు నోరు మెదపలేదు. అలాగే ఇటీవలి కాలంలో లడ్డూ నాణ్యత దారుణంగా పడిపోయింది. గతంలో తిరుమల లడ్డూ ఘుమఘుమ లు వెదజల్లేవి. ఈ మధ్య కాలంలో ఆ ఘుమఘుమలు మాయమయ్యాయి. లడ్డూ కూడా ఎండిపోయినట్టుగా ఉంటోంది. ఇలా జరగడానికి తిరుమల తిరుపతి దేవస్థానం గత పాలకవర్గం నిర్వాకమే కారణం. నాసిరకం నెయ్యితో పాటు జీడిపప్పు, కిస్మిస్‌లు కూడా నాణ్యమైనవి వాడకపోవడంతో లడ్డూ తన రుచిని,నాణ్యతను కోల్పోయింది. ఇప్పుడు లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని తేలింది. ఈ మహా పాతకానికి ఎవరు కారణం అన్నది తేల్చాలి. కాంట్రాక్టర్లను ఎందుకు మార్చారన్నది తేలాలి. గత పాలక మండలి రేటు తగ్గించిన కారణంగా నెయ్యి సరఫరాదారులు కల్తీ నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన ఆవు నెయ్యిని పేరొందిన కంపెనీలు బహిరంగ మార్కెట్‌లో కిలో 800 రూపాయల వరకు విక్రయిస్తుండగా టీటీడీ పాలక మండలి మాత్రం రూ.400 కంటే తక్కువకు నెయ్యి టెండర్లను ఖరారు చేసింది. ఈ తప్పుడు నిర్ణయం కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయింది. మహా ప్రసాదాన్ని కలుషితం చేసి భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారు. ఆ దేవదేవుడికి అపచారం చేశారు. శ్రీవారిపై భయం ఉన్నవాళ్లు ఇలా చేయరు. ఇంతటి దారుణానికి ఒడిగట్టరు. కాసుల కక్కుర్తి కారణంగా ఈ ధరలకు దిగారని తెలుసుకోవచ్చు. భక్తుల సొమ్ముతోనే ప్రసాదాలకు అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేస్తారు. ఇందులో నాణ్యత విషయంలో రాజీపడి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. అలాంటప్పుడు ఇలా ఎందుకు చేశారన్నది విచారణ చేయించాలి. నెయ్యి కల్తీ జరిగిందా? లేదా? అని నిర్ధారించే ల్యాబ్‌లు తిరుపతిలో లేవు. అందుకే ఇష్టా రాజ్యంగా కల్తీ నెయ్యి సరఫరా సాగింది. నాటి పాలక మండలి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డి.. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోసం ఆ దేవదేవుడిని ముడిసరుకుగా వాడుకున్నారు. గత ఐదేళ్లుగా రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో శ్రీవారి సన్నిధిలో అవినీతి పేరుపోయింది. విఐపి టిక్కెట్లను కూడా అమ్ముకున్నారంటే ఎంతకు దిగజారారో తెలుసుకోవచ్చు. నాణ్యమైన నెయ్యి కావాలంటే తక్కువ ధరకు ఇవ్వలేమని పేరున్న సంస్థలు స్పష్టం చేసినప్పుడు..ఇతరులు తక్కువకు సరఫరా చేస్తామంటే ఒప్పు కోవడంలోనే గోల్‌మాల్ జరిగింది. కనీస పాపభీతి కూడా లేకుండా దేవుడిపైన నమ్మకంతో భక్తులు సమకూర్చిన సొమ్ముకే కన్నం వేశారు. కమిషన్ల పర్వానికి తెరలేపారు. ప్రముఖులకు దేవుడిపై ఉన్న భక్తిని ఆసరాగా చేసుకొని వ్యక్తిగత పలుకుబడి పెంచుకున్నారు. మొత్తంగా తిరుమలను కలుషితం చేశారు. ఈ క్రమంలో పాలక మండలిలో సభ్యులుగా నియమితులవడానికి పోటీ పెరిగిపోయింది. శ్రీవెంకటేశ్వరుడిపై భక్తితో కాకుండా ఆ దేవదేవుడిని సొంత అవసరాలకు వాడుకోవడానికి ఎంతైనా ఇచ్చి పాలక మండలి సభ్యులుగా నియమితులు కావడానికి కొందరు ప్రయత్నించారు. క్రమంగా టీటీడీ ఛైర్మన్ పదవి కూడా రాజకీయ పునరావాస కేంద్రంగా మారిపోయింది. అందువల్ల ఈ పద్దతికి ఇక స్వస్తి పలకాలి. సంస్కణలకు శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత చంద్రబాబుదే. తాను శ్రీవారి దయతోనే బతికి బయటపడ్డానని చెబుతున్న చంద్రబాబు తక్షణం హైందవేతరులు, రాజకీయనేతలను టిటిడి ఛైర్మన్ సహా ఇతర పదవులకు దూరంగా ఉంచాలి. హైందవేతర ఉద్యోగులను, దేవుండటే నమ్మకం లేని వారిని అక్కడి నించి పంపించేయాలి. అతిపెద్ద డెయిరీని కేవలం గోవులతో



నిర్వహించేలా చేయాలి. అప్పుడే తిరుమల పవిత్రతకు భంగం కలగదు. మొత్తంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళనకు చంద్రబాబు నడుం బిగించాలి. ఇదో పవిత్ర యజ్ఞంగా చూడాలి.

## నిరుపేదకు కుట్టు మిషన్ అందజేత



**గంగాధర నేటిధాత్రి :**
లయన్స్ క్లబ్ ఆఫ్ గర్శకుర్తి అధ్యక్షులు లయన్ మిట్టపెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి వైష్ణవి తండ్రి రమేశ్‌కి జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా జి.ఎల్.టి. కో-ఆర్డినేటర్ లయన్ మిట్టపెల్లి ప్రవీణ్ కుమార్,జోనల్ చైర్ పర్సన్ లయన్ గుర్రం బాపురెడ్డి,ప్రధాన కార్యదర్శి లయన్ అన్నల్దాసు శ్రీనివాస్,కోశాధికారి లయన్ కముటం అనిల్, ఉపాధ్యక్షులు లయన్ కొలిపాక రమేశ్,ప్రోగ్రాం కన్వీనర్ లయన్ కొండవేని మల్లిఖార్జున్,లయన్ రేణికుంట రమేశ్, లయన్ ద్యావణపెల్లి అరవిందస్వామిపాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను
# వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొమరం శాంతయ్య,యాసారపు వెంకన్న.**

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం గుండాల మండల కేంద్రంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక సంఘాల నాయకులు తాహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న, ఐఎఫ్టియు ఏరియా కమిటీ కార్యదర్శి గడ్డం రమేష్‌లు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం బ్రిటిష్ పాలకులపై కార్మికులు పోరాడి సాధించు కున్న 29 కార్మిక చట్టాలను అణిచివేయటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విటీని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వేతన కోడ్, వర్కింగ్ కండిషన్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్లను అమలు జరిపితే కార్మికులకు ఉన్న ప్రస్తుత రక్షణలన్నీ కోల్పోయి యాజమాన్యాల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి జీవించాల్సి వస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లలోకార్మిక హక్కులను కాలరాసి,యాజమా



న్యాలకు లాభం కలిగించే అనేక అంశాలు ఉన్నాయని, ఇప్పటికే యాజమాన్యాలకు అనుకూల నిర్ణయాలు జరుగుతున్నాయని, ఈ నాలుగు కోడ్ల అమలు అయితే కార్మిక హక్కులన్నీ రద్దు అవుతాయని వారన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికులను నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఉద్యమాలు బలోపేతం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మొక్క నరీ ,గడ్డం కృష్ణ, మాదే సంతోష్, పూనెం సాంబశివరావు, కల్తీ రాంబాబు, యాప రామస్వామి, మానాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

**సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఈనెల 26న జిల్లా వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ భూపాలపల్లి జిల్లాలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణం కై వర్క్ షాప్ జరుగుతా ఉంది ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజు హాజరవుతున్నారు ఈ వర్క్ షాప్ ను జయప్రదం



చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాను... ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఐసా.జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ వంశి రమేష్ పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్

**రణం కంటే రాజీ నయం**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మొగుళ్ళపల్లి మండల పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వాడుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలు పాల్గొన్నారు...

## వ్యాన్ డ్రైవర్‌ను కొట్టి సెల్ఫోన్ దొంగలించి దొంగలు అరెస్ట్

**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి :**
శనివారం రోజున రాత్రి 11:40 గంటల సమయంలో ఆర్మూర్ వైపు ఒక మొక్కల లోడుతో ఐచర్ వ్యాన్ డ్రైవర్ సుధాగోని గంగాధర్ గౌడ్ కమ్మర్ పెల్లి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన వ్యక్తి తన మొక్కలను బండలింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఆపుకొని మూత్రవిసర్జన చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు తన వద్దకు వచ్చి అగ్గిపెట్టె ఉన్నదా అన్న అని అడిగారు ఇద్దరు వ్యక్తులు అతనిని గట్టిగా పట్టుకొని మరొక వ్యక్తి తన వద్ద ఉన్న డీజిల్ కొరకు ఉంచబడిన డబ్బులు 5000 రూపాయలు మరియు రెడ్మీ సెల్ ఫోన్లు లాక్కొని నన్ను కొట్టి ఎవరితోనైనా చెబితే చంపుతామని బెదిరించి వెళ్లిపోయారు గాయపడిన వ్యక్తి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి మరియు పారిపోయిన దొంగల గురించి మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డిని,ఇబ్రహీంపట్నం ఎస్సై మల్లాపూర్ ఎస్సై అనిల్, కిరణ్ కుమార్ లను మూడు బృందాలుగా ఏర్పాటు చేసి పారిపోయిన దొంగల గురించి పంపగా వారు దొంగల గురించి తిరుగుతుండగా ఈరోజు ఇబ్రహీంపట్నం %ఇ% రోడ్ వద్ద ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఉండగా మెట్పల్లి సిఐ వారిని పట్టుకుని విచారించగా వారు వ్యాన్ డ్రైవర్లు కొట్టి ఫోన్ డబ్బులను బలవంతంగా తీసుకొని పారిపోయినామని తెలిపినారు వారి వివరములు 1. ఏనుగు వంశీ, మేడిపల్లి గ్రామం 2.బైండ్ల వేణు మఠం వాడ మెట్పల్లి 3. కైరా వెంకటేష్



అలియాస్ రవి గౌడ్ బండలింగాపూర్ గ్రామం అని తెలిపినారు వారి వద్ద ఉన్న డబ్బులను సెల్ఫోన్లను చూపించగా సిఐ వారిని అదుపులోకి తీసుకొని వారు వచ్చిన బైకు తనిఖీ చేయగా వారి వద్ద గల పల్సర్ బైక్ కవర్లో ఒక గంజాయి ఉన్న ప్యాకెట్ 200 గ్రాముల దానిని స్వాధీన పరచుకొని పంచుల సమక్షంలో బైకు, డబ్బులను, సెల్ఫోన్లను గంజాయిని తీసుకొని నేరస్తులను ఆధీనంలోకి తీసుకొని వారిని ఈరోజు తదుపరి చర్య నిమిత్తం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న ఎస్ఐ అనిల్,కిరణ్ కుమార్‌లను మరియు పోలీస్ సిబ్బంది గంగా రాం, చైతన్య లను సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు మరియు ఇక నుండి ఎవరైనా రోడ్ల పైన వాహనాలను ఆపి ఈలాంటి చర్యలకు పాల్పడిన మరియు గంజాయి అమ్మిన కొన్న తాగిన మెట్పల్లి సబ్ డివిజన్లో ఎవరైనా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఇటువంటి వాటి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని మెట్పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు తెలిపారు.

## ఆవాల మణెమ్మ కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే

**వీణవంక, ( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని కొండపాక, హిమ్మత్ నగర్ గ్రామాల మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఆవాల మణెమ్మ పరమపదించిన సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీ శాసనమండలి సభ్యులు నారదాసు లక్ష్మణరావు, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,బండ శ్రీనివాస్‌లు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె భౌతికకాయాన్ని వైద్య కళాశాలకు ఇవ్వడాన్ని కుటుంబ సభ్యులను అభినందించారు. సమాజంలో ఇలాంటి ఘటనలు చాల అరుదుగా ఉంటాయన్నారు. ఈ ప్రాంతంలో నూతన ఉరువడిని ప్రారంభించారన్నారు



.ఎమ్మెల్యే వెంట వీణవంక మండల మాజీ ఎంపిపి ముసుపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ,మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి ,మాజీ ఎంపీపీ చుక్క రంజిత్, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సామ్రాజ్యం యువజన నాయకులు జెకె ,అఖిల్ నాగిడి మధుసూదన్ రెడ్డి, కాసర్ల సుధాకర్, భరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 25 నిబంధనలను వెంటనే మార్చాలి

**అడ్డగూడూర్ (యాదాద్రి భువనగిరి జిల్లా), నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి బోధన సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వందే దీనికి విరుద్ధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి పదిమంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు 11 నుంచి 60 మందికి ఇద్దరు విద్యార్థులు కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమై విషయం అని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య అన్నారు. అడ్డగూడురు మండలంలోని



వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. హన్మంతు అడ్డగూడురు మండల బాధ్యులు ఉప్పు నరేందర్ ఎస్. నిరంజన్ నరేష్ మరియు షబానా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సెప్టెంబర్ 27 ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి**

**జమ్మికుంట, నేటిధాత్రి :**
రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సెప్టెంబర్ 27న నిర్వహించే చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. వీణవంక మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 85% ప్రయాణీకులు మరియు 66% వస్తువులు కేవలం రోడ్డు రవాణా ద్వారానే రవాణా చేయబడుతున్నాయి. కానీ కార్మికులకు చట్టపరమైన రక్షణ లేదా ఉద్యోగ భద్రత లేదు. పనిలో భాగంగా రోడ్లపైనే ఉంటూ వృద్ధాప్యానికి చేరుకున్న కార్మికులకు కేరళలో తప్ప మరెక్కడా సామాజిక, ఆర్థిక భద్రత లేదు. కేరళలో మోటార్ కార్మికుల కోసం సంక్షేమ నిధి బోర్డు ఏర్పాటు చేయబడింది. ఈ తరుణంలో జాతీయ స్థాయిలో అసంఘటిత రోడ్డు రవాణా కార్మికుల కోసం సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయడం భారత ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత. రాష్ట్రంలో కొత్తగా



వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ నిర్ణయాల వల్ల గతంలో ఆటోలలో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా పడిపోయింది. ఫలితంగా ఆటో డ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారింది. విద్యాధికులై ఉండి ఉద్యోగం దొరక్క స్వయం ఉపాధి క్రింది ఆటో డ్రైవర్లుగా పని చేసుకుంటున్న వారు ఇప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారు. అందుకని మహిళల ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, టాటా ఏసీ, క్యాబ్ డ్రైవర్లకు గీత, నేత, బీడీ కార్మికుల కిస్తున్న తరహాలో నెలకు రూ. 4,500/- జీవనభృతి ఇవ్వాలని కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్, రవాణ రంగా అధ్యక్ష కార్యదర్శులు పున్నం రవి, చెలికని శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, దాసారపు వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశం



**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు గుట్ట, రంగలీల మైదానం కరీమాబాదులో "దసరా ఉత్సవ కమిటీ" ప్రతిఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా 2024 దసరా ఉత్సవాల గురించి సోమవారం నాడు దసరా ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశం కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు అధ్యక్షతన కరీమాబాదు లోని ఆదర్శ ట్రస్ట్ భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు మాట్లాడుతూ, గత ఏడాది సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేయకున్నా, దాతల సహకారంతో దసరా ఉత్సవ కమిటీనే సొంత ఖర్చులతో నిర్వహించింది అని తెలిపారు. ఈ యేడాది నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీ ధర్ రావుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, పొగాకు సందీప్, సహాయ కార్యదర్శులు సుంకరి సంజీవ్, పూజారి అజయ్, బొల్లం రాజు, కార్యదర్శులు నాగపురి మహేష్, కత్తెరసాల వేణు, వడ్నాల శ్రీను, నరిగే శీను, సభ్యులు బిట్ల క్రాంతి, గట్టు రమేష్, బత్తిని రవిచంద్ర, నాగపురి నాగరాజు, పార్వతీ కృష్ణంరాజు, వంశీ, వినయ్, రాజశేఖర్, బైరగోని మనోహర్, శ్రీరాముల చరన్, ఎలగందుల కృష్ణమూర్తి, గట్టు బాలసాయి, మహేష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే
# నాయకుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు

- ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్



**హైదరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాదులోనే మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటి ఐటి మరియు ఇండస్ట్రీస్ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందించిన జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్. రాష్ట్రంలో పరిశ్రమ స్థాపనలకు ఐటి రంగాన్ని అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషిని ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే నాయకుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు అని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, చైర్మన్

**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2 వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము, గోదాం, సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు 39వేల మేర రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సుమారు రుణమాఫీ 436 కోట్ల రూపాయల మేర రుణమాఫీ ఇప్పటి వరకు జరిగింది. అలాగే రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్, అదేవిధంగా దసరా నాడు రైతులకు రైతు భరోసా ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి. రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన ముఖ్య మంత్రిగా రైతులు అప్పులో పుట్టి అప్పులతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి సుమారు రాష్ట్రవ్యాప్తంగా 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవడం జరిగింది. కానీ ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం చూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతన్నారు. మాజీ ముఖ్య మంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ, మాజీ



మంత్రి ట్విట్టర్ టిల్లు సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ ప్రజా సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి మన సీఎం. ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు, డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2 వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పాలం అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, రిజిస్ట్రార్ జగన్ మోహన్ రావు, డిసివో, ఏవో, మార్కెట్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు మహిళా నాయకురాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల మీద ఉన్న ధ్యాస ప్రాజెక్టులపై లేదు

- బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి
- మాజీ ఎంపీ వినోద్ కుమార్

**జమ్మికుంట, నేటిధాత్రి :**
రాజకీయాలపై ఉన్న ధ్యాస కాళేశ్వరం ప్రాజెక్టుపై లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులపై అసత్య ప్రచారాలు మానుకోవాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయలు గోదావరిలో కలిసాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రులు విమర్శించడం సరైనది కాదన్నారు. మూడు బ్యారేజీల ఖర్చు 94 58.91 కోట్ల రూపాయలని, కాళేశ్వరం ప్రాజెక్టులోని మిగతా బ్యారేజ్ లకు లిఫ్టులకు టన్నెల్స్‌కు కోసం ఖర్చయిందని అన్నారు. ఖాళీ విషయం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, 1964 ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్క ప్రాజెక్టు కట్టలేదన్నారు. కెసిఆర్ వచ్చిన తర్వాత కాళేశ్వరం దేవాదులతోపాటు ఎన్నో ప్రాజెక్టులు కట్టడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దోసెడు నీళ్ల గురించి ఆలోచిస్తే కెసిఆర్ బిందెడు నీళ్ల కోసం



ఆలోచించి పనులు చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ లో పిల్లర్లు రిపేర్ చేయాలని డ్యామ్ సేఫ్టీ అథారిటీని ఏ ఒక్క కాంగ్రెస్ బిజెపి ఎంపీలు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు ఉచిత విద్యుత్ తో నడుస్తుందని, సోలార్ పవర్‌తో ఇరిగేషన్ స్టార్ట్ అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు ఎన్నికల తర్వాత ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని, రైతుబంధును ఇప్పటికీ రైతుల ఖాతాలో ఎందుకు జమ చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ 31 వేల కోట్లు చేయాల్సి ఉండగా కేవలం 17 ,934 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. 47 లక్షల మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని అది పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు,, గందె రాధిక శ్రీనివాస్ ,మాజీ ఎంపీపీ లు రాణి సురేందర్ రెడ్డి ,మూసి పట్ల రేణుక తిరుపతిరెడ్డి పావని వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, టంగుటూరి రాజకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఏడవ వార్షికోత్సవ
# సర్వసభ్య సమావేశం



**నిజాంపేట, నేటిధాత్రి :** మహిళా సంఘాల ఏడవ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం నాడు మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరుపతి సంఘాల ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా గ్రూపుల ద్వారా లబ్ధి పొందిన మహిళలు వారి భావాలను సమావేశంలో వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా డిపిఎం జాన్ కెనాడి మాట్లాడుతూ.. మండల కేంద్రం బ్యాంకు లింకేజ్ టార్గెట్ ప్రకారం 24 కోట్ల 74 లక్షల రూపాయల టార్గెట్ ఉందన్నారు. దానిని 130% శాతం టార్గెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో మహిళలు జీవన ఉపాధి కార్యక్రమాన్ని ప్రారంభించి 10 నుండి 30 వేల వరకు వేతనాన్ని సంపాదించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 6356 మంది మహిళలు " నా మొక్క నా బాధ్యత " అంటూ ప్రతి ఒక్కరు గ్రామంలో మొక్క నాటి 3 సంవత్సరాల వరకు దాన్ని సంరక్షించాలి అన్నారు.

## జూనియర్ లెక్చరర సంఘం
# కార్యవర్గ సభ్యునిగా మల్లేశం




**రామయంపేట (మెదక్), నేటిధాత్రి :**
ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా గూడూరు మల్లేశం ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ లెక్చరర్గా పనిచేస్తున్న ఆయనను కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ...లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తమపై నమ్మకంతో ఎందుకు ఉన్న ప్రతి ఒక్కరికి ఎంతో రుణపడి ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హిమజ్యోతి లెక్చరర్లు బాల ప్రకాష్, బాబురావు బాలా గౌడ్ సురేందర్ రెడ్డి,, అశోక్ గౌడ్, మస్తాన్, శ్రీశైలం, ఆంజనేయులు ,యాదగిరి, సురేష్ గౌడ్, శ్రీదేవి మంగ కళాశాల సిబ్బంది ఉన్నారు.

# 25న అఖిలభారత యాదవ సంఘం మండల ఎన్నిక జరుగును




**మలహర్ రావు. నేటిధాత్రి:**
అఖిల భారత యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందని ఇట్టి ఎన్నిక జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో 25-09-2024 రోజున ఉదయం 11 గం లకు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల యాదవ కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనవాల్సిందిగా యాదవ సంఘ నాయకులు ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు యాదన్న రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, కొడారి బాబు యాదవ్, యాదన్న గట్టయ్య యాదవ్, సిద్ది శంకర్ యాదవ్, పొన్నాల రాజయ్య యాదవ్, కదారి మల్లేష్ యాదవ్, ఇట్టవెన శరత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో రైతులు దోపిడీకి గురికాకుండా చర్యలు చేపట్టాలి

➤మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేయాలి
➤ రైతుల వద్ద అధిక కమిషన్ తీసుకునే వ్యాపారుల గుర్తింపు రద్దు చేయాలి
➤అమ్మకానికి వచ్చిన రైతుల అన్ని రకాల పంటలను మార్కెట్ లోనే తూకం వేయాలి
➤ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
➤మార్కెట్ కార్యదర్శిని కలిసి మెమోరాండం ఇచ్చిన ఏఐకెఎఫ్ ప్రతినిధి బృందం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :**
వరంగల్ వ్యవసాయ మార్కెట్లో బైలాను తూచా తప్పకుండా అమలు చేసి రైతులు పండించిన పంటలను దళారీలు దోచుకోకుండా, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమా





ముల వ్యవసాయ మార్కెట్లో నెలకొన్న సమస్యలపై మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో రైతులు అష్ట కష్టాలు పడి పండించిన పంటలు చేతికస్తున్న దశలో అమ్మకానికి మార్కెట్ కు తీసుకువస్తున్నారని ఇలాంటి తరుణంలో రైతుల పంటలకు రక్షణ కల్పిస్తూ అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ కనుగుణంగా రైతుల పంటలకు డిమాండ్ కల్పిస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు అమ్మకానికి తీసుకచ్చిన అన్ని రకాల ఉత్పత్తులను మార్కెట్ లోనే తూకం వేయాలని అలాగే మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేస్తూ అధిక కమిషన్ వసూలు చేసే ఏజెంట్లు వ్యాపారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దుపరిచి కఠిన చర్యలు చేపట్టాలని అలాగే రైతుల పంటలను దాచుకునే కోల్డ్ స్టోరేజీలలో అధిక చార్జీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్ లో మౌలిక సదుపాయాలు కల్పించి రైతులను కాపాడాలని, సీసీఐ పత్తి కొనుగోళ్ల సందర్భంలో జరిగే దోపిడిని నివారించేందుకు మార్కెట్ సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన నష్టం వాటిల్లిన రైతుల పక్షాన ఏఐకేఎఫ్ ముందుండి పోరాడుతుందని తెలిపారు. తన పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నష్టం జరగకుండా చర్యలు చేపడతారని మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల ఈ సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు.రైతులకు మార్కెట్ లో కలిగే ఇబ్బందుల గురించి మీ దృష్టికి వచ్చిన విషయాలను తనకు తెలియజేయాలని మార్కెట్ కార్యదర్శి సూచించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్,జిల్లా నాయకుడు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారెడ్డి

**సిద్దిపేట జిల్లా , నేటిధాత్రి :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన తుడుము ఆశయ కుమారుడు శ్రీకాంత్ చనిపోవడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించిన కొవ్వూర్ కిష్టారెడ్డి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడం జరిగింది తుపత్ సత్తయ్య భోగి రాములు తాటిగడ్డ రామస్వామి



తుడుం కిషన్ చిటిక రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# హెూల్ సేల్ కాంటా లకు శాశ్వత స్థలం కేటాయింపుకు చర్యలు

➤కలెక్టర్తో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
➤జడ్సీ దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా, నేటిధాత్రి :**
కాప్రా సర్కిల్లోని కుషాయిగూడ హెూల్ సేల్ కాంటాలకు మరియు ఇతర వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది.మార్కెట్పై మూడు దశాబ్దాలుగా ఆధారపడి జీవిస్తున్న హెూల్ సేల్ వ్యాపారులకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే రంగంలోకి దిగి ఇదే విషయమై జిల్లా కలెక్టర్తో చర్చించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించాలని కూడా కలెక్టర్ కూ ఆదేశించారు. ఇదే విషయంలో కూరగాయల మార్కెట్ హెూల్ సేల్ వ్యాపారులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, స్థానిక చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు వ్యాపారులు. దీంతో పరమేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమక్షంలో వ్యాపారులు ఎల్బీనగర్ జోనల్ కమిష



నర్ హేమంత్ కుమార్ పాటిల్ ను కలిశారు. కూరగాయల హెూల్ సేల్ వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జడ్సీ త్వరలోనే సమస్యను పరిష్కరించనున్నట్టుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెూల్సేల్ కాంట సభ్యులు పుప్పాల వెంకన్న, శ్రీనివాస్, నరేష్ కుమార్, రమేష్, నందిమ్, హరిచరణ్, రాజు రాఘవేందర్ పాల్గొన్నారు.

# పబ్లిక్ గార్డెన్లో స్వచ్ఛ భారత్ శ్రమదానం

➤మేరా యువ భారత్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
➤ పబ్లిక్ గార్డెన్ అంతా చెత్తను శుభ్రం చేసిన అధికారులు, విద్యార్థులు

**హన్మకొండ జిల్లా, నేటిధాత్రి :**
స్వచ్ఛతహీసేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ యొక్క మేరా యువ భారత్ (ఎన్వైకే), సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నేడు శ్రమదానం నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్






ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు పబ్లిక్ గార్డెన్ లోని వివిధ చోట్ల శ్రమదానం నిర్వహించి అక్కడ ఉన్న చెత్తను తొలగించి సంచులలో నింపి జీడబ్ల్యూఎంసీ వాహనాల వారికి అందించారు. దాదాపు 100 మందికి పైగా పాల్గొని నిర్వహించిన ఈ శ్రమదానం సందర్భంగా పబ్లిక్ గార్డెన్లోని వివిధ ప్రాంతాల్లో పోగుపడిన చెత్త శుభ్రం అయింది. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దామోదర్, మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని విద్యార్థులును అభినందించారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

**కమలాపూర్ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో తహసిల్దార్కు వినతిపత్రం**

**నేటిధాత్రి కమలాపూర్ (హన్మకొండ):**
హైదరాబాదులో గల తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించకుండా అలానే కొనసాగించాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భూపతిరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ కమలాపూర్ తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్ మాట్లాడుతూ ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఇబ్బందుల గురవుతూ, నానా అగచాట్లు పడుతున్న తెలుగు ప్రజలందరిని ఒక్కచోటికి చేర్చాలనే లక్ష్యంతో,తెలుగు ప్రజలందరికీ ఒక ప్రత్యేకమైన రాష్ట్రం కావాలనే పట్టుదలతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం వారి పేరు మార్చేందుకు సిద్ధపడటం చాలా దురదృష్ట సంఘటనని పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన వ్యక్తి కాదని,తెలుగు ప్రజలందరి ఐక్యత, క్షేమం కోసం పోరాడి అసువులు బాసిన మహామేధావి అని, అంతే కాకుండా భారత జాతీయ ఉద్యమంలో కూడా మహాత్మా గాంధీతో పాటు పలు కార్యక్రమాలలో చురుకుగా



పాల్గొన్నారు అని కొనియాడారు. 1985లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హైదరాబాదులో తెలుగు విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాడని తదనంతరం పరిణామాల్లో ఆ విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం జరిగిందని,విభజన అనంతర ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో కూడా తెలుగు విశ్వవిద్యాలయం శాఖలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని పొట్టి శ్రీరాములు గారి పేరును కొనసాగించాలని హెచ్చరించారు.ఒక మహనీయుని పేరు తొలగించేటప్పుడు వారి త్యాగనిరతిని, వారి పూర్వపరాలు పరిశీలించాలని అలా కాకుండా నచ్చని వ్యక్తుల పేర్లు తొలగించి, తనకు ఇష్టమైన వారి పేర్లు పెట్టడం మంచి సంప్రదాయం కాదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి గారి పేరున వేరే సంస్థకు గాని లేదా నూతనంగా ఏర్పాటు చేసే మరో సంస్థకైనా పెట్టుకోవచ్చని ప్రతాపరెడ్డి గారి పై మాకు ఎలాంటి వ్యతిరేక భావన లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి శ్రీరాములు గారి పేరు కొనసాగించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులందరు ఉద్యమించక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షుడు భూపతి రాజు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొనిశెట్టి మునిందర్,వైశ్య సంఘం నాయకులు నూక సాంబమూర్తి,భూపతి ప్రవీణ్,శివశంకర్, శింగి రికొండ యుగంధర్, దొంతుల నాగేశ్వరరావు, తోడుపునూరి జగదీశ్వర్, దోమకుంట్ల ఓం ప్రకాష్, మాడిశెట్టి రమేష్, నంగునూరి సాగర్ బాబు,నూక వీరభద్రయ్య, రమేష్,కృష్ణమూర్తి, మాడిశెట్టి సంపత్, అల్లాడి వేణు,ఉప్పుల ఓం ప్రకాష్,గుండా రాజు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందుండాలి

**టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్**

**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ కుమారుడు కీర్తిశేషులు గజ్జెల వివేక్ యొక్క 34వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని వివేక్ జన్మదిన వేడుకలను వరంగల్ శివనగర్ నందు గల డాన్ బాస్కో అనాథ పిల్లల ఆశ్రమములో నిర్వహించారు.
ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా తన కుమారుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినప్పటికీ అతని జన్మదిన వేడుకలను అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని రాంకిషన్ తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన వస్తువులను తన కుమారుని జ్ఞాపకార్థం అందజేయడం జరుగుతుందని



తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు రాంకిషన్ దంపతులు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్ జిల్లా బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, మధు, శంకేశి రాజేష్, ఆనంద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, భరత్, మాడిశెట్టి శ్రీనివాస్, ఆనందరావు, కుమారస్వామి, భాను తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో కలకలం రేపుతున్న దొంగలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి :**
వీణవంక మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ వైన్స్ అలాగే వెంకటరమణ ఎలక్ట్రిషన్ లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. సోమవారం తెల్లవారుజామున రోజులాగే షాప్ వద్దకు వచ్చిన షాపు యాజమాన్యం చూసే సరికి తాళాలు పగల గొట్టి ఉన్నాయని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి పరిశీలించగా పక్కన ఉన్న వైన్ షాపులో దొంగలు పడ్డారని తెలిసిపోయింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన






పోలీసులు సమాచారాన్ని సేకరిస్తున్నారు. దొంగలు షాపులోని సీసీ కెమెరాలను హార్డ్ డిస్కును ధ్వంసం చేశారు. మద్యం షాపులో వెనకాల ఉన్న గోడను పగలగొట్టి మద్యం బాటిల్స్ను ఎత్తుకెళ్లారు. వెంకటరమణ ఐరన్ ఎలక్ట్రిషన్ షాపులో సుమారుగా 14 వేల రూపాయలను ఎత్తుకెళ్లారని యజమాని అన్నాడు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# పాటిగడ్డ బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట్, నేటిధాత్రి :** పాటిగడ్డ బస్తీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్యాదవ్ హామీ ఇచ్చారు. బేగంపేట్ డివిజన్లోని ఎన్బీటి నగర్ పాటిగడ్డ బస్తీకి నూతనంగా బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ ముదిరాజ్ సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్యాదవ్ను బస్తీ ప్రజలతో వచ్చి వెస్ట్ మారేడ్పల్లిలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శేఖర్ను ఎమ్మెల్యే శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్గౌడ్, నాయకులు అఖిల్, రఫీక్, ఆరీఫ్, ఇలియాజ్, సిద్దిక్, నసీమా, శారద, అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఐటీ పరిశ్రమల శాఖ మరియు శాసనసభ్యులు వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రాజు గారు ఈ సమస్యకు పరిష్కారం చూపాలి. తెలంగాణ ఆదివాసి తెలుగు సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అటవీ పట్టాలకు రెవెన్యూ కొత్త పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని ఎల్డిఎం శ్రీనివాస రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందినటువంటి రైతులు 5000కుటుంబాలు పదివేల ఎకరాలకు పొంది ఉన్నారని వారికి పంట రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఒక వైపున రైతు భరోసా రాక మరోవైపున బ్యాంకర్లు పంట రుణాలు చార్జ్ క్రియేట్ అయితలేదు అనే పేరుతోటి ఇవ్వకపోవడం చేత, రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు, రైతులు చేసేదేమీ



లేక ప్రైవేటు వడి వ్యాపారస్తులని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొనడానికి,ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అని వారు మండి పడ్డారు. వెంటనే ఈ సమస్యపై ఐటీ పరిశ్రమల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సమస్యని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని వారు గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో పోడు పట్టాలు వచ్చినటువంటి జిల్లాలలో ఇప్పటికే రైతులు పంట రుణాలు బ్యాంకుల నుండి తీసుకున్నారని, ఈ జిల్లాలోనే ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ అధ్యక్షులు సూదుల శంకర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు కుమ్మరి గణేష్ అసోదుల కుమార్, కొవ్వూరి కిష్టయ్య, ఒలపు శంకరయ్య తదితరులు పాల్గొన్నారుపోడు పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలి. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్.

# హైస్కూల్లో బ్యాంకు వివిధ పథకాలపై కళ బృందంతో అవగాహన



**మలహర్ రావు. నేటిధాత్రి :**
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాటిచెర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంక్ మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా సురక్ష బీమా యోజన పథకం. జీవనజ్యోతి భీమా యోజన. అటల్ పెన్షన్ యోజన, .%చీ్రా.వా% వాత్సల్య చిన్నపిల్లల కొరకు కొత్త స్కీమ్ 18 నుంచి 8 సంవత్సరాల లోపు వారు కూడా ఈ పథకంలో చెరచు రిటైర్మెంట్ స్కీమ్ గురించి స్కూల్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ రావు, బ్యాంకు మేనేజర్ సాయి, బ్యాంకు అటెండర్ అమీర్, కళాజాత బృందం సభ్యులు విజయ్, మేజీషిన్ రియాజ్, డప్పు ప్లేయరులు పాల్గొన్నారు. స్కూల్ యాజాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్యూ 50 వసంతాల సభకు విద్యార్థులు తరలి రండి

**ఈనెల 30 తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభని జయప్రదం చేయండి.**




**భద్రాచలం, నేటిధాత్రి :**
భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు. దిక్సూచిలా నిలిచిందని, 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పిడిఎస్యు పోరాడిందని పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ,భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ తెలిపారు. సోమవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించటం జరిగింది. సందర్భంగా కాంపాటి పృథ్వీ,మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం,గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి.ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు. పి డి యస్ యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి.డి. ఎస్.యు. పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ రమేష్, సురేష్, నరేందర్, రాంబాబు, రాంప్రసాద్ ప్రవళిక, శ్రీలత,సంప్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను వదిలేసి,బంధువులకు దోచిపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది

▶▶కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి

**నేటిధాత్రి, హైదరాబాద్**

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో, కేటీఆర్ వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఖండిస్తూ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలను వదిలేసి, బంధువులకు దోచిపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని, కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్లలో అక్రమాలు జరిగాయని మాజీ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. కట్టు కథను సృష్టించి బద్మాష్ నాటకాలు ఆడుతున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని, బామ్మర్దులను, బంధువులను బాగు చేసుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే, కేసీఆర్, కేటీఆర్ దే అని ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. గెలిపించిన ప్రజలను వదిలేసి, బంధువులకు దోచిపెట్టిన బీఆర్ఎస్ ను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు తిరస్కరించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనైతే ఒక్క సీటు కూడా ఇవ్వకుండా అడ్రస్ గల్లంతు చేశారు. ఇక ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ కు భవిష్యత్తులేదని తేలిపోవడంతో, కేటీఆర్ నోటికొచ్చిన అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. బీఆర్ఎస్ ప్రజలకు దూరమైన ప్రభుత్వమైతే.., కాంగ్రెస్ ప్రజలకు దగ్గరైన ప్రభుత్వం అని గుర్తుంచుకో కేటీఆర్ అని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నది. దీంతో ప్రజల్లో రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేటీఆర్ చవకబారు ప్రకటనలు చేస్తున్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరినందుకు నజరానాగా పాలమూరు రంగారెడ్డి వర్కులు ఇస్తే అవి ఆయన అల్లుడు సృజన్ రెడ్డి చేసింది వాస్తవం కాదా? రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందే సృజన్ రెడ్డికి – కేటీఆర్ కు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్న విషయం వాస్తవం కాదా?

కేటీఆర్ కు ఉన్న బినామీల్లో సృజన్ రెడ్డి ఒకరన్న సంగతి తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని, అమృత్ టెండర్లలో సృజన్ రెడ్డి కంపెనీకి టెండర్ వచ్చిందని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అయితే టెండర్లు పిలిచినప్పుడు ఆర్థికంగా సాంకేతికంగా అనుభవం ఉన్న కంపెనీలు టెండర్లలో పాల్గొంటాయి కదా. స్టార్ టాప్ కంపెనీలు ఆర్థికంగా ఉండి సాంకేతిక అనుభవము లేని కారణంగా సాంకేతికంగా అనుభవం కలిగిన కంపెనీలతో జాయింట్ వెంచర్ పెట్టుకొని టెండర్ల లో పాల్గొంటారు అనే సంగతి కేటీఆర్ కు తెలియదా? కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ ను హెచ్చరిస్తున్నాం. కేటీఆర్ గుర్తుంచుకో.., అవినీతి నిరోధక చట్టం, సెక్షన్లు అని పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావు... ఆ సెక్షన్లన్నీ మీకు మీ కుటుంబానికి వర్తిస్తాయి. మిమ్మల్ని ప్రాసిక్యూట్ చేసే రోజు దగ్గర్లోనే ఉంది. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని భూములను కన్వర్షన్ చేశారు? ఎన్ని బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారో అందరికీ తెలుసు. ఈ అనుమతుల్లో జరిగిన అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో, మీ కుటుంబం ఎంత అవినీతికి పాల్పడిందో చెప్పాలంటే.. రాస్తే రామాయణం వింటే మహాభారతం అంత కథ ఉంది. బీఆర్ఎస్ పాలనలో మీరు దేవుళ్లను కూడా వదిలిపెట్టలేదు కదా.., వెయ్యి కోట్ల రూపాయల యాదాద్రి పునర్నిర్మాణ పనులను ఏఅనుభవం లేని సినిమా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో జరిపించింది మీరే కదా? మల్టీ నేషనల్ కంపెనీ ఆర్కిటెక్ట్ నిపుణులతో యాదాద్రి పనులు చేయాల్సి ఉండగా... చిన జీయర్ స్వామి కళ్లల్లో ఆనందం కోసమే ఆనందసాయికి అప్పజెప్పారు కదా..? అందులో మీరెంత తిన్నారు? పైగా, అతనికి మీరు 30 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారని మేం ప్రశ్నిస్తున్నాం.

యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మేం కోరుతున్నాం. యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో ఎటువంటి అనుభవం లేని వ్యక్తి చేత ఆర్కిటెక్ట్ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని కేటీఆర్ ని అడుగుచున్నాము. కేవలం జీయర్ స్వామి




మెప్పుకోసం ఆనంద సాయి అనే సినిమా సెట్టింగులు వేసే వ్యక్తికి పనులు అప్పజెప్పి దాదాపు 30 కోట్ల రూపాయలు చెల్లించడం అవినీతి కాదా అని అడుగుతున్నాం యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అవకతవలపై దేవాదాయ శాఖ ఉన్నత స్థాయి విచారణ జరపాలని కోరుచున్నాము. మీ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే అవినీతి నిరోధక చట్టం కింద మీ చెల్లెలు ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లింది నిజం కాదా? బీజేపీ బిఆర్ఎస్ రహస్య మిత్రులు అనడానికి కవితకు బెయిల్ రావడమే నిదర్శనం. గతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యసభలో అవసరమున్న బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా? అని అడుగుతున్నాం.

రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోం. మీకు చేతనైతే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలే తప్ప.. సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలతో రాజకీయ పబ్బం గడుపుతామంటే ఇకపై నడవదని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమగ్ర విచారణ జరిపి ప్రజల ముందు వాస్తవాలను ఉంచాలని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

▶▶చెన్నారావుపేట మండలంలో పల్లె దవఖానాలను ప్రారంభం.

▶▶మొడల్ స్కూల్ లో డైనింగ్ హాల్ కు భూమి పూజ.

▶▶79 కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన

▶▶నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి.**

అమీనాబాద్ మోడల్ స్కూల్ లో నూతన డైనింగ్ హాల్ కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేశారు. మోడల్ స్కూల్ లో రూ. 30 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్ కోసం శిలాఫలకం వేసి ప్రత్యేక భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో 79 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాలలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, తహాశీల్దార్ పాణికుమార్ , డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ సరోజ, డాక్టర్ భవాని ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి,ప్రసన్న లక్ష్మీ , టీపీసీసి మెంబర్స్ పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,జిల్లా రైతు కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దన రమేష్,తప్పేట రమేష్ ,మండల ఉపాధ్యక్షులు నన్నెబొ యిన రమేష్ యాదవ్,కేతిటి వీరారెడ్డి,బొంత శ్రీనివాస్,లక్క కుమార్,మజ్జిగ రాంబాబు, మంచాల సదానందం,యూత్ డివిజన్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,జిల్లా నాయకులు పార్వతమ్మ,తుటి పావని,బండి పద్మ, ఆవుల రాములు, మండల రాములు, ఉప్పునుతుల లింగమూర్తి, కల్లెపు శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.



**నర్సంపేట, నేటిధాత్రి:**

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలంలో గల కోనాపురం, పాపయ్యపేట గ్రామాల్లో నిర్మించిన (పల్లె దవాఖానలు) వైద్య ఆరోగ్య ఉప కేంద్రాలను సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించారు. నూతన పల్లె దవాఖానలో, ఒపి రిజిస్ట్రార్,రికార్డు బుక్ లను పరిశీలిం చారు. అనంతరం పాపయ్య పేట పల్లె దవాఖానకు భూమిని తల్లిదండ్రులు ఉప్పరి సాయిలు,ఎల్లమ్మల జ్ఞాపకార్థంగా విరాళంగా ఇచ్చిన కుమారులు ఉప్పరి గంగులు, రామచందర్, నరసింహస్వామిలు అభినందించిన దొంతి ఘనంగా సన్మానించారు.

**మోడల్ స్కూల్ డైనింగ్ హాల్ లో**

# నిరుపేదలకు ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరు చేయాలి

**హసన్ పర్తి, నేటిధాత్రి:**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో నివాస స్థలాలు లేని కడు నిరు పేద దళిత కుటుంబాలు గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 516 లో సూమారుగా 70 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం నివాస స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ గృహాలు మంజూరి చేయాలని, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు ప్రావీణ్య మరియు ఆర్డివో కు బాధిత దళిత కుటుంబాలతో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు ప్రభుత్వ, పంచరాయి, ఇనాం అసైన్డ్ తదితర భూములను




పంపిణి చేసి ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. నిరుపేదలకు మద్దతుగా మాట తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూములకు హద్దులు నిర్ణయించాలని, భూ కబ్జాదారులనుండి భూములను కాపాడి భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్, నాయకులు దాసు, రాకేష్, మొగిలి, మధున,
జ్యోతి, సంధ్య, లక్ష్మి, మమత,
శ్యామల, శిరోమణి, సరోజన, ప్రభ, భారతమ్మ, రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన పెండ్యాల కొమురయ్య

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు**

వరంగల్ తూర్పులోని, 20వ డివిజన్, కాశిబుగ్గ శాంతినగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల కొమురయ్య, సోమవారం నాడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదు లోని, గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ని కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా




వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై తన వంతు కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల కొంరయ్యను జిల్లా కాంగ్రెస్ నేతలు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన




**జమ్మికుంట, నేటిధాత్రి:**

స్వచ్ఛత హీ సేవకార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి హై స్కూల్ లో స్వచ్ఛత పై స్కూల్ పిల్లలతో మరియు అధ్యాపకులతో ప్రతిజ్ఞతో పాటు, తడి చెత్త మరియు పొడి చెత్త సేకరణ పై అవగాహనకల్పించడంతోపాటు పిల్లలతో మానవహారం నిర్వహించారు. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛత లో భాగస్వాములు కావాలనిమన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారినపడకుండారక్షించుకోవచ్చు తెలిపారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండల కేంద్రంలో వరుస దొంగతనాలు

▶▶క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించిన పోలీసులు.



**జమ్మికుంట: నేటిధాత్రి**

వీణవంక కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి వరుస దొంగతనాలతో వీణవంక గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. మండల కేంద్రంలోని వెంకటరమణ ఎలక్ట్రికల్స్, నల్ల పోచమ్మ వైన్స్ లో వరుస చోరీలు జరగగా, వెంకటరమణ ఎలక్ట్రికల్స్ లోని షెటర్ ను గడ్డపార సహాయంతో పైకి లేపి, షాపులోని బయట సీసీ కెమెరాలను, కట్ చేసి, సీసీ కెమెరాల హార్డ్ డెస్క్ ను 15వేల రూపాయలను చోరీ చేశారని, షాప్ యజమాని కాసనగట్టు వెంకటరమణ ఆవేదన వ్యక్తపరిచారు. నల్ల పోచమ్మ వైన్స్ లో కిటికీ కింది నుండి సిమెంట్ గోడలను తొలగించి, అందులో నుండి షాపులకు ప్రవేశించి సీసీ కెమెరాలను కట్ చేసి, హార్డ్ డిస్క్ , 31 వేలరూపాయలను, 85 వేల విలువగల మద్యం బాటిల్లను ఎత్తుకెళ్లారని, షాప్ యజమానులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ చోరీ విషయంపై వీణవంక ఎస్సై తోట తిరుపతికి ఫిర్యాదు చేయగా , వెంటనే స్పందించి క్లూస్ టీం ను రప్పించి, ఆధారాలు సేకరించి విచారణ చేపడుతున్నారు.

# గ్రామ గ్రామాన నిష్పక్షపాతంగా ఓటర్ లిస్టుల సవరణ



**జమ్మికుంట, నేటిధాత్రి:**

వీణవంక గ్రామపంచాయతీలో సోమవారం హుజురాబాద్ డిఎల్పిఓ శ్రీనివాస్,వీణవంక గ్రామ ఓటర్ లిస్ట్ సవరణలపై , అభ్యంతరాలపై, గ్రామ కార్యదర్శి, బిఎల్వేలతో చర్చించారు. అనంతరం డిఎల్పిఓ మాట్లాడుతూ వీణవంక గ్రామంలో 3167 మంది ఓటర్లను 12 వార్డుల విభజించగా, ఒక వార్డుకు 260 మంది ఓటర్లు ఉంటారని, కుటుంబ ప్రతిపాదికన ఓటర్ల సర్వే చేయడం జరిగిందని, గ్రామంలోని ఓటర్లు,వేరే వార్డులో పడిన, గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని,పార్టీ నాయకుల అభ్యంతరాలను స్వీకరించి, నిష్పక్షపాతంగా ఓటర్ లిస్టులను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎంపీఓ సురేందర్,గ్రామ కార్యదర్శి యశోద, బిఎల్వోలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిభిరం

▶▶వైద్య శిభిరాన్ని ప్రారంభించిన డాక్టర్ విజయచెందర్ రెడ్డి,డాక్టర్ కాళీ ప్రసాద్ రావు




**పరకాల నేటిధాత్రి** సోమవారం రోజున హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 17సెప్టెంబర్ నుండి ఓటీసీ నిర్వహించు సేవ పక్వాడ (సేవ పక్షం)కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి,పరకాల నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చు విశేష జరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రత మీద మరియు తగు ఆహారా నియమాలను పాటిస్తూ జ్వర తీవ్రతను బట్టి నిపుణుల సలహా మేరకు రక్త పరీక్షలు నిర్వహించుకొని వెంటనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్లు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్, హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జి. కిషన్ రావు,డా. మొహమ్మద్ తహర్ మసూద్,భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి,ముత్యాల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్,ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యాదగిరి రావు,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు డెంగు నవీన్,ననబోయిన శ్రీనివాస్ రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్,అరువ గంగాధర్, మాం



దాటి శ్రీకాంత్,పోచాలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మేటికి నివాళులర్పించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్



**జమ్మికుంట, నేటిధాత్రి:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన దశదినకర్మ సంతాప సభలో భాగంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్లు తక్కలపల్లి రాజేశ్వరరావు, గందె రాధిక శ్రీనివాస్ లు ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా హుజూరాబాద్నియోజకవర్గం వీణవంక మండలం కొండపాక గ్రామంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు నాయినమ్మ ఆవాల మణెమ్మ (మాజీ ఎంపిటిసి) ఇటివల అనారోగ్యంతో మరణించిగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.






## ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా అతిశీ ఆ కుర్చీలో మాత్రం కూర్చోలేదు

**ఢిల్లీ, నేటిదాత్రి:**
నూతన ముఖ్యమంత్రి గా అతిశీ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఢిల్లీ సచివాలంలో సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గతంలో సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ కూర్చున్న కుర్చీలో కాకుండా.. వేరే కుర్చీలో కూర్చుని బాధత్యలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆప్ నేతలు పాల్గొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అతిశీ 5 నెలలు మాత్రమే ఢిల్లీ సీఎంగా ఉండనున్నారు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. రాజ్ నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమెతోపాటు ఆప్ నేతలు గోపాల్‌రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్, అహ్లావత్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అతిశీ ఢిల్లీకి ఎనిమిదో ముఖ్యమంత్రి కాగా, అత్యంత పిన్న వయస్కురాలైన సీఎంగా ఆమె రికార్డులకెక్కారు. అలాగే, ఢిల్లీ పీఠాన్ని అధిష్టించిన మూడో మహిళగానూ మరో ఘనత సాధించారు.



## పిడుగుపాటుకు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి..!

**ఛత్తీస్‌గఢ్, నేటిదాత్రి:**
ఛత్తీస్‌గఢ్‌లో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపాటుకు ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉండటం కలచివేస్తోంది. రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోని జోరటరాయ్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్పీ మోహిత్ గార్గ్ తెలిపారు. పిడుగుపాటుకు నలుగురు పాఠశాల విద్యార్థులు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఒకరికి గాయాలైనట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించామన్నారు. ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ స్పందించారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజ్‌నంద్‌గావ్‌లోని జోరటరాయ్ గ్రామంలో పిడుగుపాటుకు నలుగురు పాఠశాల విద్యార్థులు సహా ఎనిమిది మంది మరణించడం చాలా బాధాకరం అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ మేరకు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని.. సరైన నష్టపరిహారం అందించాలని కోరారు.



## ఇరాన్ బొగ్గు గనిలో భారీ పేలుడు

**టెహరాన్, నేటిధాత్రి:** ఇరాన్‌లోని ఓ బొగ్గు గనిలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం రాత్రి దక్షిణ ఖోర్సాన్ ప్రావిన్స్‌లోని బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించి, 51మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని ఆ దేశ ప్రభుత్వ మీడి యా ఆదివారం తెలిపింది. మదాంజూ అనే కంపెనీ ఆధ్వర్యంలోని బొగ్గు గని బీ, సీ బ్లాకుల్లో మీథేన్ వాయువు లీకై, పేలుడు సంభవించిందని, గని లోపల శిథిలాల కింద 24 మంది చిక్కుకుపోయారని తెలిసింది. గనిలో మొత్తం 69మంది కార్మికులు పనిచేస్తున్నారని స్థానిక మీడియా పేర్కొన్నది.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో మరో కీలక పరిణామం



### ‘సుప్రీం’లో బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి పిల్..

**తిరుమల, నేటిదాత్రి:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారంలో సోమవారం కీలక పరిణామం చోటు చేసుకున్నది. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలపై విచారణ జరుపాలని కోరారు. ఆరోపణలపై క్షుణ్ణంగా విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానంలో పర్యవేక్షణలో ఉండే కమిటీని నియమించేందుకు ‘రిట్ ఆఫ్ మాండమస్’.. లేకపోతే అవసర మైన ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో సుప్రీ ంకోర్టుకు సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. ఇది ప్రజారో గ్యంతో పాటు వేంకటేశ్వర స్వామి వారికి సమర్పించే నైవేద్యాలకు సంబం ధిన అంశమని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం.. ప్రజా ప్రయోజనాలను సమర్థిస్తూ ఈ విషయంలో న్యాయం జరిగేలా చూసేందుకు కోర్టు జోక్యం చేసుకోవాలని పిటిషన్ కోరారు. లడ్డూల తయారీలో ఉపయోగించే నెయ్యి మూలం, నాణ్యతతో సహా ల్యాబ్ పరీక్షలపై దృష్టి సారించి.. సంబంధిత అధికారుల నుంచి వివరణాత్మక ఫోరెన్సిక్ నివేదిక పొందేందుకు మధ్యంతర ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ నేత కోరారు. లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు నిరాధార ఆరోపణ లు చేస్తున్నారని.. అవి భక్తులను గందరగోళానికి గురి చేస్తున్నా యన్నారు. సమగ్ర విచారణ కోసం కమిటీ వేయాలని.. నిజానిజాలు బయటకు రావాలనే ఉద్దేశంతో అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చానన్నారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ వ్యవహార ంలో ఇప్పటికే సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. తాజాగా బీజేపీ నేత సైతం ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. తిరుమలలో ఇవాళ శాంతిహోమం నిర్వహించింది. లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధిం పజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది.



## చైల్డ్ పోర్న్ వీడియోలు వీక్షించడం డౌన్‌లోడ్ చేయడం పోక్సో నేరమే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పును ఇచ్చింది. చిన్నారులకు సంబంధించిన పోర్న్ వీడియోలను డౌన్ లోడ్ చేయడం కానీ, వీక్షించడం కానీ.. పోక్సో చట్టం కిందకు వస్తాయని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. చిన్నారులపై లైంగిక వేధింపులను అడ్డుకునే చట్టానికి సంబంధించిన విషయంలో సుప్రీం ధర్మాసనం ఈ తీర్పు చెప్పింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. చైల్డ్ పోర్న్ వీడియోలను డౌన్‌లోడ్ చేయడం కానీ, వీక్షించడం కానీ పోక్సో నేరం కాదు అని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆ తీర్పును ఇవ్వడంలో మద్రాసు కోర్టు తీవ్రమైన తప్పు చేసినట్లు సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. 28 ఏళ్ల ఓ వ్యక్తి చైల్డ్ పోర్న్ వీడియోలను తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసిన కేసులో మద్రాసు హైకోర్టు ఈ తీర్పును ఇచ్చింది. ఆ వ్యక్తిపై నేరాభియోగాన్ని కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. దాన్ని ఇవాళ సుప్రీంకోర్టు రిస్టోర్ చేసింది. ఆ వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సుప్రీం తన ఆదేశంలో పేర్కొన్నది.

## ఈ ఎన్నికల్లో ఓడిపోతే మళ్లీ పోటీ చేయను

అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు మరో 43 రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ప్రధాన అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్ కమలా హారిస్ తమ ప్రచార జోరు పెంచారు. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో తాను గెలవకపోతే మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించారు. ‘నవంబర్ 5న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో మేం ఓడిపోతామని అస్సలు అనుకోవడం లేదు. ఆ ఆలోచనే లేదు. మేం తప్పకుండా విజయం సాధిస్తామన్న నమ్మకం ఉంది. ఒకవేళ ఓడిపోతే.. 2028 ఎన్నికల్లో నేను బరిలోకి దిగను. ఈ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను’ అని ట్రంప్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కాగా, ట్రంప్ ఇప్పటికే ఓసారి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. 2016 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తొలిసారి ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్‌పై విజయం సాధించారు. ఆ తర్వాత 2020 ఎన్నికల్లో జో బైడెన్‌పై మరోసారి పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ట్రంప్ ఓటమి చవి చూశారు. ఇప్పుడు మరోసారి అధ్యక్ష బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇక నవంబర్ 5న అమెరికా 47వ అధ్యక్షుడి కోసం ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ట్రంప్‌కు డెమోక్రటిక్ అభ్యర్థి, ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో కమలాదే పైచేయి అని అత్యధిక సర్వేలు అంచనా వేస్తున్నాయి. కీలక రాష్ట్రాల్లోనూ కమలా హారిస్‌దే పైచేయి కొనసాగుతోందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.





## ఘోర రోడ్డు ప్రమాదం.. లోయలో పడిన బస్సు

**మహారాష్ట్ర, నేటిదాత్రి:**
మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అమరావతి కి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణి వైపు వెళ్తోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## మణిపూర్‌లో డెంగ్యూ విజృంభణ

### ఇప్పటి వరకూ 448 కేసులు నమోదు



అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ వైరస్ కారణంగా వెస్ట్ ఇంఫాల్ జిల్లాలో ఓ మరణం కూడా సంభవించింది. సెప్టెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 448 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అందులో ఇంఫాల్ వెస్ట్ లో అత్యధికంగా 259 కేసులు వెలుగు చూశాయి. ఇక ఇంఫాల్ ఈస్ట్ లో 117 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ కూడా ధ్రువీకరించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టులో 148 కేసులు నమోదైనట్లు చెప్పారు. సెప్టెంబర్ 13 నాటికి ఆ సంఖ్య 230కి పెరిగిందన్నారు. డెంగ్యూ వ్యాప్తిని అరికట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. డెంగ్యూ నివారణకు ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ తేలితే అతను ఉన్న 100 మీటర్ల పరిధిలో ఫాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే, సమాజ భాగస్వామ్యం లేకుండా ఇన్‌ఫెక్షన్‌ను నియంత్రించడం కష్టమన్నారు. డెంగ్యూ దరిచేరకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూల కుండీలతోపాటు తమ ఇళ్లలో, చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డెంగ్యూపై పోరాటంలో దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడమే కీలకమని చెప్పారు. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ డేటా ప్రకారం.. గతేడాది మణిపూర్ వ్యాప్తంగా 2,548 డెంగ్యూ కేసులు వెలుగు చూశాయి. ఇందులో ఇంఫాల్ వెస్ట్‌లో 1,639 కాగా, ఇంఫాల్ ఈస్ట్‌లో 521 కేసులు నమోదయ్యాయి. అయితే అప్పుడు ఒక్క మరణం కూడా సంభవించలేదు.

# సినిధాత్రి



## ‘ఆర్‌సీ16’ కోసం బరువు పెరుగుతున్నరామ్ చరణ్.?

ఆర్ఆర్ఆర్ విజయంతో ఫామ్‌లో ఉన్న మెగా పవర్ స్టార్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ చేంజర్ అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రానుండగా.. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. చెర్రీ సరసన కియారా అద్వానీ నటిస్తుండగా.. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ ఉప్పెన ఫేం బుచ్చిబాబు సనతో ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఆర్‌సీ16 వర్కిల్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా కోసం రామ్ చరణ్ బరువు పెరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ 100 కేజీలకు పైగా బరువు పెరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఉత్తరాంధ్రా బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు నిర్మిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఆస్కార్-విజేత %ూ.=%. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారు.

## విడుదల తేదీ ప్రకటించిన పవన్ ‘హరిహాయ్ వీరమల్లు’

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ఆగిపోయిన విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల టైంలో బిజీగా ఉన్న పవన్ ఈ సినిమాకు గ్యాప్ ఇచ్చాడు. అయితే ఏపీ ఎన్నికలు అయిపోయి ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. పవన్ కూడా డిప్యూటీ సీఎం బాధ్యతలు తీసుకున్నాడు. అయితే పవన్ డిప్యూటీ సీఎం తన సినిమాలను ఎప్పుడు కంప్లీట్ చేస్తాడా ఎప్పుడెప్పుడు చూద్దామా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ నటిస్తున్న హరిహర వీరమల్లు నుంచి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా షూటింగ్ నేటి నుంచి విజయవాడలో మొదలైనట్లు అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ ‘హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# వైరల్ అవుతున్న మహేశ్ కొత్త లుక్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు కొత్త ప్రస్తుతం వైరల్ అవుతుంది. హాలీవుడ్ హీరోలా ఉన్న ఆయన కటౌట్‌ను ప్రస్తుతం అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. తెలంగాణ వరద బాధితుల సహాయార్థం నేడు సీఎం రెవంత్ రెడ్డిని కలిసి విరాళం అందించారు మహేశ్ బాబు. భార్య నమ్రతతో కలిసి సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి వరద బాధితుల సహాయార్థం విరాళం అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50 లక్షల చెక్కును అందజేశారు. %ూవీదీ% తరఫున మరో రూ.10లక్షలు విరాళంగా ఇచ్చారు. అయితే సీఎం వద్దకు వెళ్లి చెక్‌ను అందజేసిన టైంలో మహేశ్ ఫొటోలు దిగగా.. ఆ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. మహేష్ లాంగ్ హెయిర్, గుబురు గడ్డం చూస్తుంటే హాలీవుడ్ హీరోను తలపించేలా కనిపిస్తున్నాడు. ఇక బాబు లుక్ చూసిన అభిమానులు హాలీవుడ్ హీరో జాన్ విక్ హీరో కీన్ రీవ్స్ లా కనిపిస్తున్నాడంటూ ఫిదా అవుతున్నారు. హాలీవుడ్ మెటీరియల్, బాబులకే బాబు, ఏమున్నాడ్రా బాబు అంటూ కామెంట్లు పెడుతున్నారు.దిగ్గజ దర్శకుడు రాజమౌళితో మహేశ్ బాబు ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం.

## అచ్చ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్న జాన్వీ కపూర్

తెలుగు అభిమానులకు బాలీవుడ్ స్టార్ నటి జాన్వీ కపూర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రత్యేక వీడియోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం జాన్వీ.. ఎన్టీఆర్ ‘దేవర’ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ అనూహ్యంగా రద్దైంది. దీంతో చిత్ర బృందంతోపాటు, అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇక ఈ ఈవెంట్‌లో ప్రేక్షకులు, అభిమానులకు చెప్పాలనుకున్న మాటలను జాన్వీ ఈ వీడియో ద్వారా చేరవేశారు. ఇందులో జాన్వీ అచ్చుతెలుగులో మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంటోంది. అందరికీ నమస్కారం. నన్ను ఇంతగా ఆదరిస్తూ, నాపై ఇంత ప్రేమను చూపిస్తున్నందుకు తెలుగు ఆడియన్స్‌కు ధన్యవాదాలు. నన్ను జానూ పాప అని పిలుస్తున్న ఎన్టీఆర్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు. నన్ను మీరు సొంత మనిషిలా భావించడం చాలా సంతోషాన్నిస్తోంది. మా అమ్మ మీకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. మా అమ్మకు కూడా మీరందరూ అంతే ముఖ్యం. అలాగే నాకు కూడా. నన్ను ఇంతలా సపోర్ట్ చేస్తున్న మీరందరూ గర్వపడేలా ప్రతిరోజూ కష్టపడతాను. దేవర నా మొదటి అడుగు. శివ సర్, ఎన్టీఆర్ సర్ నన్ను ఈ సినిమాకు ఎంపిక చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా ప్రయత్నం మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ ప్రయత్నంలో నాకు ప్రతి అడుగులోనూ సపోర్ట్‌గా నిలిచినందుకు దేవర టీమ్ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా ధన్యవాదాలు’ అని తెలిపారు. ఈ మాటలు తాను స్వయంగా చెప్పాలనుకున్నట్లు జాన్వీ తెలిపారు. అయితే, ఈ సారి అలా కుదరలేదన్నారు. త్వరలోనే అందరినీ కలుస్తానన్నారు. ప్రస్తుతానికి ఇది తన తరఫు నుంచి అభిమానులకు చిన్న మెసేజ్ అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వీడియోలో జాన్వీ లంగా ఓణీ కట్టుకుని అచ్చ తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న మూవీ దేవర. రెండు భాగాలుగా ఈ మూవీ తెరకెక్కనున్నది. తొలిపార్ట్ ఈ నెల 27న విడుదల కానున్నది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ ఆదివారం హైదరాబాద్ హైఐసీసీలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే, ప్రి రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పరిమితికి మంచి అభిమానులు రావడంతో తోపులాట చోటు చేసుకున్నది. ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన వేదిక ఏమాత్రం సరిపోలేదు. ఒక్కసారిగా అభిమానులంతా లోపలికి వెళ్లేందుకు ఎగబడ్డారు. ఆరుబయటే వేలాది మంది అభిమానులు ఉండిపోయారు. మరో వైపు లోపల కార్యక్రమానికి వచ్చిన అతిథులు సైతం కూర్చునేందుకు వీలు లేకుండాపోయింది. పలువురు అభిమానులు ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫర్నీచర్, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి.. అభిమానులను బయటకు పంపించి వేశారు. అభిమానులను అదుపు చేయడం అసాధ్యమని భావించడంతో పోలీసులు హెూటల్ నిర్వాహకులు, పోలీసులు ఈవెంట్‌ని క్యాన్సిల్ చేయాలని నిర్ణయించారు. తమ అభిమాన నటీనటులను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు నిరాశతో వెనుదిరిగారు.





## ట్రిప్‌లో స్టైలిష్‌గా ప్రియాంకా జవాల్కర్

టాక్సీవాలా సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ప్రియాంకా జవాల్కర్ 2018లో విజయ్‌దే వరకొండతో కలిసి నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా.. ప్రియా ంకా జవాల్కర్‌కు మాత్రం మంచి ఫ్యాన్ బేస్ సంపాదించి పెట్టింది. ఆ తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం సినిమాతో మంచి బ్రేక్ అందుకుంది. 2024లో టిల్లు 2తో మెరిసిన ఈ బ్యూటీ కొత్త సినిమా ప్రకటించాల్సి ఉంది. ఈ భామ ప్రస్తుతం స్టైలిష్‌గా ప్రెట్టీ ఉమెన్ అవతార్‌లోకి మారిపోయిన లుక్స్ నెట్టింటిని షేక్ చేస్తు న్నాయి. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. పాపులర్ సిటీ న్యూయార్క్. ఎడ్వర్డ్ : యువరాణి ఓ గుర్రం ద్వారా రక్షించబడిన తర్వాత ఏమి జరుగుతుంది? వివియన్ : ఆమె వెంటనే అతన్ని రక్షించింది! ప్రెట్టీ ఉమెన్ సినిమా నుండి.. మీరు చూశా రా? అంటూ క్యాప్షన్ ఇచ్చింది ప్రియాం కా జవాల్కర్. ప్రియాంకా జవాల్కర్ బ్లాక్ టాప్, సిల్వర్ జాకెట్ మ్యాచింగ్ ప్యాంట్స్‌లో స్టైలిష్ గా కనిపిస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండాచేస్తోంది. ఐకానిక్ స్ట్రీట్స్ మనహట్టన్ వీధుల్లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిస్తూ దిగిన ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి.

## పెళ్లి అనగానే చాలా హెచ్చరికలు వచ్చాయి
## కరీనా కపూర్



‘మనిషిగా పెరుగుతూ, మానసికంగా ఎదుగుతూ ముందుకెళ్లాను. అనుకున్నది సాధించడం, దానికోసం ఎంతైనా శ్రమించడం నా నైజం. ఒకరితో మంచిచెడూ చెప్పించు కోవడం నాకు ఇష్టం ఉండదు. నాజీవితంపై నాకు ఓ అవగాహన ఉంది’ అన్నారు బాలీవుడ్ నటి కరీనా కపూర్. తాజా ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను ఆమె పంచుకున్నారు. ‘కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే సైఫ్ అలీఖాన్‌ని పెళ్లాడాలని నిశ్చయిం చుకున్నా. నా నిర్ణయం బహిర్గతం కాగానే.. నా చుట్టూ ఉన్న ప్రపంచం నుంచి నాకు చాలా హెచ్చ రికలు వచ్చాయి. కొందరైతే పెళ్లి చేసుకుంటే కెరీర్ ముగిసిపోయినట్టే అని భయపెట్టడానికి ప్రయత్నించారు. నేను ఎవరి మాటలూ లెక్క చేయలేదు. కెరీర్ ముగిసిపోవాలని రాసుంటే మనం మాత్రం ఏం చేయ గలం? అంటూ వారిని ఎదురు ప్రశ్నిం చా. నిజానికి పెళ్లయ్యాకే నేను ఎక్కువ వర్క్ చేశా. వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకె ళ్లా. నా వర్క్‌లైఫ్‌పై ఆసక్తి పెంచుకున్నా. నన్ను నేను నమ్ముకోవడం వల్లే ఈ విజయం నాకు సాధ్యమైంది’ అంటూ చెప్పుకొచ్చింది కరీనా కపూర్.



## త్రిప్తి డిమ్రీకి ఊహించని ప్రశ్న

‘యానిమల్’ఫేం త్రిప్తి డిమ్రీకి ఊహించని ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్న తనను ఎంతో బాధించింది కూడా. అందుకే ఘాటైన సమాధానమిచ్చింది. వివరాల్లోకెళ్తే.. ‘యానిమల్, బ్యాడ్ న్యూస్ చిత్రా ల్లో ఘాటైన సన్నివే శాల్లో సెమీ న్యూడ్‌గా నటించిన త్రిప్తి డిమ్రీని ఎవరైనా పెళ్లి చేసుకుంటారా? అంటూ ఒక నెటిజన్ ఎక్స్ ఖాతా ద్వారా ప్రశ్నించాడు. దీనిపై త్రిప్తి స్పందిస్తూ.. ‘మరి నాతో అర్ధనగ్నంగా నటించి, పెదవి ముద్దులతో రెచ్చిపో యిన రణబీర్ క్యారెక్టర్‌ని ఎందుకు దూషించరు? తను మగాడనా? అంటే.. మగాడు ఎలాగైనా చేయొచ్చు.పాత్రకోసం ఆడవాళ్లు చేస్తే అది పాపం!?. ఘాటైన సన్నివేశాల్లో నటించినంత మాత్రాన నిజజీవితంలోనూ అలాగే ఉంటామని ఎలా జడ్జ్ చేస్తారు? ఏది చూడాలో.. ఏది చూడకూడదో ఎంచుకునే హక్కు ప్రేక్షకులకు ఉంది. అంతేకానీ ఒకరిని దూషించే హక్కు మాత్రం ఎవరికీ లేదు. మగాళ్లను ఒకలా, ఆడాళ్లను ఆకలా చూడటం మానుకోండి. వెండితెరపై రొమాన్స్ చేయడంలో ఆడా, మగా ఇద్దరిదీ సమాన పాత్ర అని తెలు సుకోండి.’ అంటూ విరుచుకుపడింది త్రిప్తి డిమ్రీ.

# "చేనేత సొమ్ములో "... చేతి వాటం"..ఎపిసోడ్-1

# "టెస్కో మంట".. "మంత్రి కి తంట"?










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## అమాయక మంత్రి ..ఆడిస్తున్న అధికారి?

- "ఆడిట్" లేకుండా అడ్డగోలుగా సంపాదనకు ఎగబడిందెవరు?
- సొమ్ముకు బదులు "బంగారు బిస్కెట్ల" బాగోతం ఏమిటి?
- మంత్రి "తుమ్మల" ప్రకటన తర్వాత చర్యలేవి?
- "సిబిఐ"కి అప్పగిస్తేనే అన్ని విషయాలు బయటకొస్తాయి?


విజిలెన్స్ ఎంక్వైరి అధికారులు

హైదరాబాద్,నేటిధాత్రి:
ఏ రోజు నుంచి తగ్గడం మొదలు పెట్టానో...అప్పటి నుంచి నెగ్గడం మర్చిపోయాను అని పెద్దలు చెప్పిన ఓ సామెత వుంది. అది ఇదేనేమో! అలాంటి కష్టం పగవారికి కూడా రాకూడదని కోరుకుంటారు. ఆ మంత్రికి తెలంగాణ రాజకీయాల్లో మంచి పేరుంది. ప్రజల్లో మంచి గుర్తింపు వుంది. ఆ నాయకుడు మా నాయకుడు అని గొప్పగా చెప్పుకునే అనుచర గణం వుంది. అంతే కాదు ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో గొప్ప పేరుంది. రాజకీయంగా గొప్ప కీర్తి కూడా వుంది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఆ కుటుంబం త్యాగాలు కూడా చేసింది. కుటుంబ పెద్దను కూడా కోల్పోవాల్సివచ్చింది. ఈ తర్వాత మలి తరం నాయకుడు ప్రజా సేవలోకి వచ్చారు. ఇప్పటి వరకు ఆ కుటుంబాన్ని రాజకీయంగా వెలెత్తిచూపిన వారు లేరు. ప్రజల్లో ఆ కుటుంబం మీద అచెంచలమైన విశ్వాసం, నమ్మకం కూడా వున్నాయి. ఆ ఉమ్మడి జిల్లాలో ప్రజా సేవలో ఆ కుటుంబం ముందున్నది. అంత గొప్ప నాయకత్వం ఆకుటుంబానిది. మలితరం నాయకుడుగా ప్రజల మన్ననలు పొందిన ఈ నాయకుడు ఉమ్మడి రాజకీయాల్లో కూడా క్రియాశీల పాత్ర పోషించారు. కాంగ్రెస్‌లో కీలక భూమిక పోషిస్తూ వచ్చారు. తమది కాంగ్రెస్ కుటుంబం అనేందుకు ఆయన పదేళ్ల కాలంలో పార్టీలోనే వున్నారు. ఏనాడు ఆ నాయకుడి మీద ఎలాంటి రాజకీయ విమర్శలు కూడా లేవు. ప్రస్తుతం మంత్రిగా వున్న ఆ నాయకుడికి సమర్ధవంతమైన పాలకుడుగా, నాయకుడుగా కూడా మంచి పేరుంది. ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ సమస్యల మీద, ప్రజా సమస్యల మీద ఇప్పుడున్న మంత్రి వర్గంలో ఎక్కువ అవగాహన వున్న నాయకుడు ఆ మంత్రి. గతంలో ఓసారి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా వివిధ శాఖలు నిర్వహించారు. శాసనసభ వ్యవహారాలలో ఆయన పాత్ర కూడా గొప్పది. ఇప్పుడు కూడా మంత్రిగా మరోసారి రాష్ట్ర ప్రభుత్వంలో కీలకస్ధానంలో వున్నారు. అయినా ఆయనకు తగినంత గుర్తింపు లేదని, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు అంటుంటారు. మధనపడుతుంటారు. ఒక రకంగా ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల్లో ఆయన కూడా నెంబర్ వన్ స్ధానం కోసం పోటీ పడుతున్న నాయకుడే.

### కలిసొస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కావాల్సిన నాయకుడే.

కాని ఆయనకు సంబంధంలేని, తన ప్రమేయం లేని కొన్ని అంశాలు ఆయన మంత్రి పదవికి ఎసరు తెచ్చేలా వున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. తన రాజకీయ జీవితానికి ముగింపు పలికేలా వున్నాయన్న ఆందోళన వ్యక్తమౌతోంది. గత ప్రభుత్వ హయాంలో అంతా జరిగినా, అప్పుడు ఆయనకు వీసమెత్తు పాత్ర లేకపోయినప్పటికీ కుటుంబ పరంగా ఆయన పరువు బజారున పడనుంది. అవినీతి ఆరోపణలు విరుచుకుపడే అవకాశాలున్నాయి. గతంలో అవినీతి విషయంలో ఈ నాయకుడు ఒంటి కాలు మీద లేచేవారు. గత ప్రభుత్వ అవినీతిని నిత్యం ఎండగడుతూ వుండేవారు. కాని తనకు తెలియకుండానే తన అంశంలో ఎప్పుడో అప్పుడు నేను అబాసుపాలయ్యే పరిస్ధితి వస్తుందని ఆయన కూడా ఊహించి వుండరు. అలాంటి నాయకుడు ఇప్పుడు అవినీతి కుంభకోణ వివాదంలో ఇరుక్కుపోయే పరిస్ధితులు కనిపిస్తున్నాయి. అయితే వాటిపై ఎవరితో చెప్పుకోలేరు..నాకు సంబంధం లేని తేల్చేయలేరు. అటు చెప్పుకోలేక, ఇటు చక్కదిద్దుకోలేక సతమతమౌతున్నాడు. ఉజ్వలంగా వుండాల్సిన తన రాజకీయ భవిష్యత్తుకు ఆశనిపాతంగా టెస్కో వ్యవహారం మారుతుందా? అని ఆందోళన చెందుతున్నారు. ఒకప్పుడు టెస్కో విషయంలో ఈ నాయకుడు కూడా ఆరోపణలు గుప్పించిన సందర్భాలు కూడా వున్నాయి. ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను నిత్యం కడిగేసిన నాయకుడు ఇప్పుడు నోరు మెదపడానికి కూడా ఇష్టపడడం లేదు. తాను మంత్రిగా వున్నప్పటికీ సరిదిద్దుకోలేని స్ధితిలో చిక్కుకొని లేని సమస్యలను ఎదుర్కొంటున్నారు. భయటపడలేని పరిస్ధితులు ఎదురౌతాయా? అని ఆందోళన చెందుతున్నారు. దాంతో రాజకీయమా? కుటుంబమా?? అని తేల్చుకోలేక తర్జన భర్జనపడుతున్నారని సమాచారం. ఇప్పుడు ఆయన పరిస్ధితి కరవమంటే కప్పకు కోసం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా మారింది. రాజకీయంగా మరింత ఉన్నత స్ధానానికి చేరాల్సిన సమయంలో ఆయనకు ఊహించని ఉపద్రవం ఎదురౌతుందని ఆయన కలలో కూడా అనుకోలేదు. రాష్ట్ర రాజకీయాలలో ఇంకా ఎంతో కాలం ప్రజా సేవ చేయాల్సిన నాయకుడు, తనకు సంబంధం లేని విషయం మూలంగా ఇబ్బందుల పాలౌతారా? ప్రజలనుంచి విమర్శలు ఎదుర్కొంటారా? వేచి చూడాలి. కాని ఆయన పాత్ర ఏమాత్రం లేని టెస్కోలో జరిగిన కుంభకోణం మూలంగా ఆయన తలపట్టుకుంటున్నారు. తలెత్తుకోలేని పరిస్ధితి ఎదురౌతుందా? అని కలవరపడుతున్నారు.

### ఇదొక విచిత్రమైన సందర్భం. కానీ చిన్నా చితకా వ్యవహారం కాదు. చేసింది మంచి పని కాదు.

టెస్కోలోవెలుగు చూసిన అవినీతి కుంభకోణం. ఒక వ్యవస్ధను నిర్వీర్యం చేసిన దౌర్భాగ్యం. నమ్మి శాఖను అప్పగిస్తే నిండా ముంచిన వైనం. కోట్ల రూపాయలు దోచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న ఉదంతం. ఒకప్పుడు టెస్కోలో పెద్దఎత్తున అవినీతి జరుగుతోందని, జరిగిందని పదే పదే కొన్ని వందల సార్లు కాంగ్రెస్ నాయకులందరూ చెప్పిన మాటే. లెక్కలతో సహా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు అనేక సభల్లో , వేధికల మీద మాట్లాడిందే. అంతే కాదు ముఖ్యమంత్రి హొదాలో ఇటీవల అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశమే. గత ప్రభుత్వం పెద్దఎత్తున అవినీతి చేసిందని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మారు. ఆదరించారు. గెలిపించారు. పాలన అప్పగించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత చేనేత, జౌళి శాఖలో జరిగిన దానిపై దృష్టి పెట్టారు. ఆ శాఖ ప్రక్షాళనకు పూనుకున్నారు. జరిగిన అవినీతిని వెలికితీయాలని నిర్ణయం తీసుకున్నారు. శాఖలో సమూల మార్పులు చేశారు. ఉన్నతాదికారులను తప్పించారు. విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశాలు జారీ చేశారు. నూతన యంత్రాంగం అంతా తన పనులు తాను చేస్తున్న తరుణంలో మళ్లీ ఆ శాఖలోని ఉద్యోగులు పిడుగులాంటి వార్తను విన్నారు. ఆ శాఖ అధిపతిగా వున్న కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీగా వెళ్లి తిరిగి మళ్లీ అదే సీట్లోకి వచ్చారు. తన ప్రతాపం చూపడం మొదలు పెట్టారు. తన అవినీతి చిట్టా బైటకు తీస్తున్న అదికారుల్లో కొంత మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. కొంతమందిని సస్పెండ్ చేశారని సమాచారం. అంటే ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా విజిలెన్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులను సదరు కమీషనర్ సస్పెండ్ చేయడం పెద్దఎత్తున వివాదానికి దారి తీసింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కమీషనరే, ప్రభుత్వం అప్పగించిన పనిని నిర్వర్తిస్తుంటే ఉద్యోగ పరంగా వేధింపులకు గురి చేయడాన్ని ఆ శాఖ ఉద్యోగులు మండి పడుతున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కమీషనర్‌తోపాటు, సహకరించిన ఉద్యోగులపై ప్రభుత్వం వేటు వేసింది. కమీషనర్‌కు స్ధాన చలనం కల్పించినా, మంత్రి ఒత్తిడితో మళ్లీ అదే సీట్లోకి వచ్చింది. వేటు పడిన ఉద్యోగులకు మళ్లీ పోస్టింగులు ఇవ్వడం జరిగింది. అంటే ప్రభుత్వానికంటే కమీషనరే పవర్ ఫుల్ అని నిరూపిస్తోంది. పైగా కమీషనర్ మీద ఎంక్వైరీలో పాలు పంచుకున్న ఓ మహిళా అదికారికి ఇప్పటి వరకు మూడు నెలలుగా జీతం ఇవ్వకుండా వేధిస్తున్నట్లు కూడా శాఖలో గుసగులాడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత, జౌళిశాఖలో కీలకభూమికతోపాటు, పెద్దఎత్తున అవినీతికి కమీషనర్ పాల్పడనట్లు ప్రభుత్వం గుర్తించింది.

### ఏది నిజం..ఏది అబద్దం:

**చేనేత సహాకార సంఘాల్లో ముప్పైశాతానికి పైగా బోగస్ సంఘాలను గుర్తించినట్లు సాక్ష్యాత్తు వ్యవసాయ, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదికారికంగా ప్రకటించారు. విజిలెన్స్ ఎంక్వైరీకి కూడా గతంలోనే ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో టెస్కో నుంచి వివిధ శాఖలకు వస్త్రాల రవాణాలో చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. వందల కోట్ల అవకతలను ప్రాధమికంగా గుర్తించినట్లు కూడా చెప్పారు. పైగా గతంలో చేనేత పేరు చెప్పి మరమగ్గాల మీద తయారైన వస్త్రాలను కొనుగోలు చేశారని కూడా తెలిసినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో 393 చేనేత సంఘాలు, 140 మాక్స్ సొసైటీలు, 135 చిన్న తరహా యూనిట్లున్నాయి. వీటిలో 30శాతం బోగస్ సంఘాలున్నట్లు ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఆ బోగస్ సంఘాల సృష్టివెనుక ఎవరున్నారన్నదానిపై కూడా విచారణ జరుగుతోంది. ప్రధానంగా వాటి రూపకల్పనలో కూడా ఉన్నతాధికారి పాత్ర నేరుగా వున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రాష్ట్రంలో వున్న 393 చేనేత సంఘాలలో కేవలం 105 సంఘాలకు మాత్రమే పని కల్పించారని కూడా నివేదికలున్నాయి. వీటిని త్వరగా నిగ్గు తేల్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. కాని కమీషనర్ చేసిన పనికి సంబంధించి, ఆమె మీద వస్తున్న ఆరోపణల మూలంగా మంత్రి పరువు ప్రతిష్ట గోదావరిలో మునిగిపోతుందని ఆయన శ్రేయోభిలాషులు బాధపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఓ అడుగు ముందుకు వేసింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశించారు. ఇదిలా వుంటే టిస్కోలో కోట్లు చేతులు మారినట్లు, అవినీతి జరిగినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తేల్చి చెప్పారు. చేనేతల పొట్ట కొట్టారని కూడా నిజాన్ని నిగ్గు తేల్చారు. 2016 నుంచి చేనేత శాఖలో ఆడిట్ జరగకుండా ఎందుకు తొక్కిపెట్టారు. ఆడిట్ జరగకుండా ఎందుకు అడ్డుకున్నారు? ఎవరు అడ్డుకున్నారు? అన్నది కూడా వెలుగు చూడాల్సిన అవసరం వుంది. విజిలెన్స్ అదికారులు ఇచ్చిన సూచనతో జయేష్ రంజన్ ఇచ్చిన ఆదేశాలు కూడా ఎందుకు బుట్టదాఖలయ్యాయి అన్నది తేలాల్సివుంది. ఈ వెుత్తం అవినీతి, గందరగోళం మీద సిబిఐ ఎంక్వైరీ జరిగితే అన్ని నిజాలు నిగ్గు తేలుతాయని చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.**

**చూద్దాం..ఏం జరుగుతుందో!!**




GOVERNMENT OF TELANGANA
INDUSTRIES AND COMMERCE (VIGILANCE) DEPARTMENT

JAYESH RANJAN
SPECIAL CHIEF SECRETARY TO GOVT & CIP (FAC)

SECTION OFFICER

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999